بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 28

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

09 జులై 2020, 17 జుల్ ఖాయిదా 1441, హి.ఖ 09 వఫా 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّمَا التَّوۡبَۃُ عَلَی اللّٰہِ لِلَّذِیۡنَ یَعۡمَلُوۡنَ السُّوۡٓءَ بِجَہَالَۃٍ ثُمَّ یَتُوۡبُوۡنَ مِنۡ قَرِیۡبٍ فَاُولٰٓئِکَ یَتُوۡبُ اللّٰہُ عَلَیۡہِمۡ ؕ وَکَانَ اللّٰہُ عَلِیۡمًا حَکِیۡمًا ○ (النساء:18)

“ తెలియక పాపము చేసి వెంటనే పశ్చత్తాప పడువారిని అల్లాహ్ నిశ్చయముగా అంగీకరించును. ఇట్టి వారి ఎడనే అల్లాహ్ కనికరము చూపును. అల్లాహ్ సర్వజ్ఞుడు, వివేకవంతుడు.” (నిసా: 18).

**నమాజ్ ఏమిటి?. ఒక విధమైన దుఆ. మానవున్ని అది అన్ని రకాల చెడులు, అశ్లీలతల నుండి కాపాడుతూ సద్గుణాలను అలవర్చుతూ దైవానుగ్రహాలకు అర్హుడిని చేస్తుంది. అల్లాహ్ అనగా వైభవోపేతమైన నామము అని పేర్కొనబడింది. అల్లాహ్ తాలా అన్ని లక్షణాలను ఆ నామమునకే అనుసందానం చేశాడు. కావున ఒక్కసారి ఆలోచించి చూడుము. నమాజ్ యొక్క ప్రారంభం అజాన్ నుండి మొదలవుతుంది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### స్థిరత్వమే మానవుని పేరు ప్రతిష్టలు:

అలాగే తమ ఉద్దేశాలకు దేవుని ఉద్దేశాలపై ప్రాధాన్యత నిచ్చిన అనేక మందిని కూడ చూడడం జరిగింది. చివరికి వారు కూడ ఈ ప్రపంచము నుండి అసఫలీకృతతతోనే వెళ్ళిపోవడం జరిగింది. పైగా ప్రయోజనం పొందుటకు బదులుగా నష్టాన్ని చవిచూశారు. ఇస్లాం బోధనలను పరీక్షించి చూసినచో అపజయము కేవలం అసత్యుడైన కారణం చేతనే వరిస్తుందని తెలుస్తుంది. దేవునిపై మానవునికి ప్రేమ తగ్గినప్పుడు అది ఒక శాపముగా మానవునిపై పడుతుంది. ఫలితముగా మానవుడిని అది అపజేయుడిగా, అప్రయోజకుడిగా మార్చివేస్తుంది. ప్రత్యేకించి దూరదృష్టి గల ప్రజలు ప్రాపంచిక ప్రయోజనాల కోసం తమ శక్తి సామార్థ్య ములన్నింటిని కూడగట్టుకొని ప్రాపంచికతను అనుసరించు నప్పుడు అలాంటి వారిని అల్లాహ్ తాలా అపజేయులను చేయును. కాని సత్పుర్షుల ముందు మరణపు భావాజాలపు పవిత్ర ఉద్దేశము ఎల్లప్పుడు ఉంటుంది. ఏ విధముగానైతే వారి తల్లి దండ్రులు మృతి చెందారో, ఏ విధముగానైతే వారి కుటుంబ పెద్దలు మృతి చెందారో అదే విధముగా ఒక రోజు తాము కూడ మృతి చెందుననే ఆలోచనలు వారిలో కల్గుతుంటాయి. కొన్ని సందర్భాలలో తమ వయస్సును దృష్టిలో ఉంచుకొని ఇక తాను వృద్ధాప్యానికి చేరువయ్యానని, మరణపు గడియలు సమీపంలో ఉన్నాయని భావించి అల్లాహ్ తాలా వైపు మ్రొగ్గుచూపును.

మొత్తానికి ఇక్కడ గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా, చివరికి ఏదో ఒక రోజు ఈ ప్రపంచాన్ని, దాని అభిరుచులను వీడవలసి ఉంటుంది. అలాంటప్పుడు మరి మానవుడు ఆయా అభిరుచులను పొందునట్టి అక్రమ మార్గాలను ముందుగానే ఎందుకు వీడడం లేదు?. గొప్ప గొప్ప సత్పుర్షులను, దైవజనికులనే మృత్యువు వదిలిపెట్టడంలేదు. పైగా అది నవయువకులను, సంపన్నులను, మహాత్ములను కూడ లెక్క చేయడం లేదు. అలాంటప్పుడు మరి అది మిమ్ములను ఎందుకు వదులుతుంది? అని భావిస్తున్నారు. తాత్కాలిక, ఉహాజనిక సంతోషాలు, ఆనందాల అన్వేషణలో అజ్ఞానంతో మానవుడు ఎన్ని బాధలను భరిస్తుంటాడో, ఎన్ని కష్టాలను ఎదుర్కొంటాడో చూడండి. కాని దైవ మార్గములో మాత్రం చిన్న పాటి సమస్యను చూస్తే భయభ్రాంతులకు గురైపోతుంటాడు. పైగా తప్పుగా భావించుకుంటాడు. బహుశా అతడు ఆ కనుమరుగయ్యే అభిరుచులకు భిన్నముగా శాశ్వతమైన, ఎల్లప్పుడు లభించు ఆనందములను అంచనా వేసి యున్నచో ఎంత బాగుండును. ఆ సమస్యలు, కష్టాలపై విజయం సాధించుటకు ఒక సంపూర్ణమైన, గురి తప్పని ఒక చిట్కా గలదు. దానిని కోట్లాది సత్పుర్షులు పరీక్షించి చూశారు. అది ఏమిటి?. ఆ చిట్కానే నమాజ్ అని అంటారు.

నమాజ్ ఏమిటి?. ఒక విధమైన దుఆ. మానవున్ని అది అన్ని రకాల చెడులు, అశ్లీలతల నుండి కాపాడుతూ సద్గుణాలను అలవర్చుతూ దైవానుగ్రహాలకు అర్హుడిని చేస్తుంది. అల్లాహ్ అనగా వైభవోపేతమైన నామము అని పేర్కొనబడింది. అల్లాహ్ తాలా అన్ని లక్షణాలను ఆ నామమునకే అనుసందానం చేశాడు. కావున ఒక్కసారి ఆలోచించి చూడుము. నమాజ్ యొక్క ప్రారంభం అజాన్ నుండి మొదలవుతుంది. అజాన్ కూడ అల్లాహ్ అక్బర్ అనే పేరుతోనే ప్రారంభమవుతుంది. అనగా అల్లాహ్ పేరుతో ప్రారంభమై, లా ఇలాహ ఇల్లల్లాహ్ అనగా అల్లాహ్ పేరుతోనే ముగిసి పోతుంది. ఈ ఖ్యాతి కేవలం ఇస్లాం ప్రార్థనలకు మాత్రమే గలదు. ఆ ప్రార్థనలలో ప్రారంభములో మరియు చివరిలో అల్లాహ్ తాలాయే ప్రాధాన్యుడు. మరొకరు కారు. ఇలాంటి ప్రార్థనలు ఏ జాతిలోను, ఏ కులంలోను లేవని నేను వాగ్దానం చేస్తున్నాను. నమాజ్‌యే దుఆ. అందులో వైభవోపేతుడైన అల్లాహ్ నామముకే ప్రాధాన్యత నివ్వడం జరిగింది. అదే విధముగా మానవుని వైభవోపేతమైన నామము కూడ స్థిరత్వమే.

వైభవోపేతమైన నామము అనగా, మానవునికి పరిపూర్ణతలు లభించునట్టి మాధ్యమము. అల్లాహ్ తాలా ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమాలో ఈ విషయమునే తెలియజేశాడు. మరొక చోట కూడ ఈ విషయమును గూర్చియే ఈ విధముగా తెల్పినాడు. అల్లజీనా ఖాలు రబ్బునల్లాహు సుమ్మస్తఖాము తతనజ్జలు అలైహిముల్ మలాఇకతు అల్లా తఖాఫు వలా తహజనూ (హామ్ సజ్దా: 31) అనగా అల్లాహ్ సంరక్షణలో మరియు అతని వైభవోపేతమైన నామము రక్షణలో ఉన్నటు వంటి ప్రజలు ఒక మానవుడిగా ఉంచబడినపుడు అతనిపై దేవదూతలు అవతరించునట్టి శక్తి సామర్థ్యాలు అతనిలో పెంపొందుతాయి. ఎలాంటి భయాందోళనలు వారికి ఉండవు. అందుకే నేను తెలిపాను. ఇస్తిఖామత్ (స్థిరత్వము) చాలా గొప్ప ఆధారము. స్థిరత్వమనగా ఏమిటి?. ప్రతి ఒక్క వస్తువు దాని సరైన స్థానంలో, సమయ స్ఫూర్తిగా కొనసాగుచున్నచో అది విజ్ఞత, స్థిరత్వముగా పేర్కొనబడుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 152-154)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను మరల బద్రి అనుచరులు రజి గురించి ప్రస్తావింతును. వీరిలో ప్రస్తావించబడనున్న అనుచరుని పేరు హజ్రత్ సుహైబ్ బిన్ సిన్నాన్ రజియల్లాహు తఆలా అన్హు. హజ్రత్ సుహైబ్ తండ్రి పేరు సిన్నాన్ బిన్ మాలిక్ కాగా, తల్లి పేరు సల్మా బిన్ ఖయిద్. హజ్రత్ సుహైబ్ మాతృ దేశము మౌసల్ కాగా హజ్రత్ సుహైబ్ తండ్రి లేదా చిన్నాన కిస్రా రాజ్యాధికారంలో ఉబుల్లా ప్రాంతమునకు అధికారిగా వుండేవారు. ఉబుల్లా దజ్లకు ఆనుకొని వున్న ఒక నగరము. అనంతరం దీని పేరే బస్రా అని మార్చబడెను. ఒకానొక కాలంలో రోములు ఈ ప్రాంతముపై దాడి చేశారు. ఆ సమయంలోనే హజ్రత్ సుహైబ్‌ను బందీగా తీసుకెళ్ళారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినారు. ఇస్లాంలో ముందడుగు వేసినవారు నలుగురున్నారు. అరబ్‌లో మొదటి వ్యక్తిని నేను, రోములలో మొదటి వ్యక్తి సుహైబ్ రజి, పారసీయులలో మొదటి వ్యక్తి సల్మాన్ రజి, కాగా ఎబిసీనీయులలో మొదటి వ్యక్తి బిలాల్ రజి.

బలహీనుడిగా భావించబడే, మక్కాలో తీవ్రమైన బాధలకు గురిచేయబడే విశ్వాసులలో హజ్రత్ సుహైబ్ రజి కూడ పరిగణింప బడేవారు. వారు చాలా బాధలను ఎదుర్కొన్నారు. మరొక కథనము మేరకు హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజిను ఎంతగా హింసించే వారనగా , ఏమి జరుగుతున్నదో వారికే అర్థమయ్యేది కాదు.

మదీనాకు ప్రస్థానము చేసిన వారిలో అందరికంటే చివరగా వచ్చిన వారు హజ్రత్ అలీ రజి, హజ్రత్ సుహైబ్ బిన్ సినాన్ రజి. రబీవుల్ అవ్వల్ మధ్య మాసంలో జరిగిన సంఘటన ఇది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాలో నివాసముండిరి. ఇంకా మదీనాకు చేరుకోలేదు.

హజ్రత్ సుహైబ్ రజి హిజ్రి 38వ సంవత్సరములో షవ్వాల్ నెలలో మృతి చెందారు. మరికొందరి అభిప్రాయము మేరకు హిజ్రి 39వ సంవత్సరములో మృతి చెందారు. మరణించినప్పుడు హజ్రత్ సుహైబ్ రజి వయసు 73 సంవత్సరములుండెను. మరికొందరి అభిప్రాయము ప్రకారము 70 సంవత్సరములుండెను. వీరు మదీనాలో సమాధి చేయబడ్డారు.

ప్రస్తావించబడుతున్న మరో అనుచరుడి పేరు హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి. హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ వంశపు బనూ హారిస్ కుటుంబానికి చెందినవారు. వారి తండ్రి పేరు రబిఇ బిన్ అమ్రూ కాగా, తల్లి పేరు హుజైల బిన్త్ హంబా. హజ్రత్ సఅద్ రజికు ఇద్దరు భార్యలు ఉండేవారు. ఒకరి పేరు ఉమ్రా బిన్త్‌హజమ్ కాగా, రెండవ భార్యపేరు హబీబ బిన్త్ జైద్. హజ్రత్ సఅద్ బిన్ రబిఇకి ఇద్దరు కుమార్తేలు గలరు. ఒక కుమార్తే పేరు ఉమ్మే సఅద్ కాగా, మరొక చోట వీరి పేరును ఉమ్మే సయీద్‌గా పేర్కొనడం జరిగింది. వారి అసలు పేరు జమీలా.

మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజి మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు.

దీని తరువాత నేను ఇప్పుడు సంక్షిప్తముగా నేడు నెలకొన్న పరిస్థితుల వలన దుఆల వైపు శ్రద్ధ కల్పించెదను. అల్లాహ్ తాలా కరోనా వైరస్ మరియు విపత్తుల నుండి ఈ ప్రపంచాన్ని కాపాడుతూ, మానవుల జీవితం ఏకేశ్వరుడి వైపు మ్రొగ్గుచూపుటలో, ఇతరుల హక్కులను చెల్లించుటలో ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకొను జ్ఞానాన్ని తెలివిని మానవులకు ప్రసాదించుగాకా!. ప్రపంచం నుండి విపత్తులను అలర్లను దూరం చేయడంలోనే ప్రపంచ శాంతి గలదు. ఇందుకు త్యాగాలు చేయాలి. ప్రభుత్వాలకు కూడ అల్లా హ్ తాలా జ్ఞానాన్ని ప్రసాదించును గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 05 జూన్ 2020,(05 ఎహ్సాన్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను మరల బద్రి అనుచరులు రజి గురించి ప్రస్తావింతును. వీరిలో ప్రస్తావించబడనున్న అనుచరుని పేరు హజ్రత్ సుహైబ్ బిన్ సిన్నాన్ రజియల్లాహు తఆలా అన్హు. హజ్రత్ సుహైబ్ తండ్రి పేరు సిన్నాన్ బిన్ మాలిక్ కాగా, తల్లి పేరు సల్మా బిన్ ఖయిద్. హజ్రత్ సుహైబ్ మాతృ దేశము మౌసల్ కాగా హజ్రత్ సుహైబ్ తండ్రి లేదా చిన్నాన కిస్రా రాజ్యాధికారంలో ఉబుల్లా ప్రాంతమునకు అధికారిగా వుండేవారు. ఉబుల్లా దజ్లకు ఆనుకొని వున్న ఒక నగరము. అనంతరం దీని పేరే బస్రా అని మార్చబడెను. ఒకానొక కాలంలో రోములు ఈ ప్రాంతముపై దాడి చేశారు. ఆ సమయంలోనే హజ్రత్ సుహైబ్‌ను బందీగా తీసుకెళ్ళారు. అప్పటికి వారింకా చిన్న వయస్కులే. అబుల్ ఖాసిమ్ మగ్రిబీ అభిప్రాయము ప్రకారము హజ్రత్ సుహైబ్ పేరు ఉమైరహ్ కాగా, రోములు వారికి సుహైబ్ అని నామకరణం చేశారు. ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 169-170. సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017) (అల్ అసాబ ఫి తమీజుస్సహాబ సంపుటి 4, పుట 33-34, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (అల్ ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 99, (ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

హజ్రత్ సుహైబ్ చాలా ఎరగ్రా ఉండేవారు. పొడుగుగా లేదా పొట్టిగా కాకుండా మధ్యస్తంగా ఉండేవారు. తలపై ఒత్తైన జుట్టు కూడ ఉండేది.

(ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 41, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016)

హజ్రత్ సుహైబ్ రజి రోములలో పెరిగారు. వారికి నత్తి కూడ ఉ ండేది. ఖల్బ్ అను వ్యక్తి వారిని రోముల నుండి కొనుగోలు చేశారు. (ఇతను మరొక వ్యక్తి) అనంతరం వారిని మక్కాకు తీసుకొచ్చారు. తర్వాత అబ్దుల్లాహ్ బిన్ జుద్‌ఆన్ వారిని కొనుగోలు చేసి వారికి స్వాతంత్ర్యమును కల్పించారు. అబ్దుల్లాహ్ బిన్ జుద్‌ఆన్ మృతి చెందేంత వరకు హజ్రత్ సుహైబ్ రజి జుద్‌ఆన్‌తో పాటు మక్కాలోనే నివాసమున్నారు. ఇంతలోనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారు. ఒక కథనము మేరకు అనగా హజ్రత్ సుహైబ్ సంతానము ఇట్లు తెలిపెను. హజ్రత్ సుహైబ్ తెలివి తేటల వయసుకు చేరుకున్నప్పుడు వారు రోమ్ నుండి పారిపోయి మక్కాకు చేరుకొన్నారు. అలా వారు అబ్దుల్లాహ్ బిన్ జుద్‌ఆన్‌కు మిత్రులుగా మారి అతను మృతి చెందే వరకు అతనితో కలిసి ఉన్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 170, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వీరి గురించి ఇలా తెల్పినారు: "సుహైబ్ అను ఒక బానిస ఉండేవారు. వారిని రోమ్ నుండి పట్టుకొచ్చారు. వారు అబ్దుల్లాహ్ బిన్ జుద్‌ఆన్ బానిసగా కొనసాగారు. జుద్‌ఆన్ వారికి స్వతంత్రమును కల్పించెను. వారు కూడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసింశారు. హుజూర్ (స)

కొరకు వారు ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ”

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 443)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్యులు లేదా బానిసల సహాయముతో పవిత్ర ఖుర్ఆన్‌ను రూపొందిస్తున్నారని అవిశ్వాసులు ఆరోపణలు చేసేవారు అనే విషయాన్ని ప్రస్తావించు సందర్భములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వారిని గూర్చి తెల్పినారు. ఆ ఆరోపణలకు సమాధానమేనగా ముందుగా ఈ బానిసలు ఇస్లాంలో చేరినందుకు అనేక బాధలు, ఇబ్బందులకు గురైనారు. అలాంటి పరిస్థితులలో వారు అనగా ఆ బానిసలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సహకరించుటకే ఆ కష్టములను ఎదుర్కొనుటకు, ఇబ్బందులకు భరించుటకు సిద్ధమైనారా?. పైగా వారు చాటు మాటుగా కాకుండా బహ్యాముగా సహకరిస్తూ ఆపై స్థిరత్వముగా నిలుస్తూ ఆ బాధలను, ఇబ్బందులను భరించారా?. ఈ విషయాన్ని తెలియజేస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి యల్లాహు అన్‌హు అది ఒక నీచమైన ఆరోపణ అని తెలిపారు. వీరు విశ్వాసులు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించిన వారు, అల్లాహ్ మరియు అతని ప్రవక్తలను విశ్వసించిన వారు. వారే నిలకడగా ఉంటూ , హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వారు ఇస్లాం నేర్చుకొన్నారు. దైవవాణిని విశ్వసించారు. ఈ కోణములో ఈ ప్రస్తావన చేయబడెను.

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 441-443).

హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి ఇట్లనిరి. నేను సుహైబ్ రజి ను దారె అర్ఖమ్ తలుపు వద్ద కలిసినాను. లోపల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపస్థితులై వుండిరి. నీ ఉద్దేశమేమిటి? అని నేను అడిగితిని. అయితే నీ ఉద్ధేశమేమిటి? అని సుహైబ్ రజి నన్ను అడిగెను. అందుకు నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని వారి శాసనము వినాలని ఆశిస్తున్నాను అని సమాధానమిచ్చాను. నేను ఇలాగే కోరుకుంటున్నానని సుహైబ్ రజి చెప్పెను. హజ్రత్ అమ్మార్ రజి ఇట్లనిరి. అనంతరం మేమిద్దరము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొన్నాము. అప్పుడు వారు స మాకు ఇస్లాం గురించి తెలుపగా మేము ఇస్లాం స్వీకరించితిమి. పగలు మొత్తం మేము అక్కడే గడిపినాము. సాయంత్రం అయిన తర్వాత మేము అక్కడి నుండి రహస్యముగా బయలు దేరితిమి. 30 మంది తర్వాత హజ్రత్ అమ్మార్ రజి, హజ్రత్ సుహైబ్ రజిలు ఇస్లాం స్వీకరించారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 171, సుహైబ్ బిన్ సన్నాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017)

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినారు. ఇస్లాంలో ముందడుగు వేసినవారు నలుగురున్నారు. అరబ్‌లో మొదటి వ్యక్తిని నేను, రోములలో మొదటి వ్యక్తి సుహైబ్ రజి, పారసీయులలో మొదటి వ్యక్తి సల్మాన్ రజి, కాగా ఎబిసీనీయులలో మొదటి వ్యక్తి బిలాల్ రజి.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 39, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇట్లు తెలిపిరి. అందరికంటే ముందు తమ ఇస్లాంను ప్రకటించిన వారు ఏడుగురున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై శాసనము అవతరించెను. అబూబకర్ రజి, అమ్మార్ రజి, వారి తల్లి సుమయ్య రజి, సుహైబ్ రజి, బిలాల్ రజి, మిఖ్దాద్ రజి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తఆలా వారి చిన్నాన అబూతాలిబ్ వలన సురక్షితంగా వుంచెను. అబూబకర్‌ను అల్లాహ్ తఆలా వారి జాతి ద్వారా సురక్షితంగా వుంచెను. ఈ విషయము గురించి గత ఖుత్బాలో కూడ నేను వివరించాను. ఇది కథకుని ఆలోచన మాత్రమే. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు కూడ ఆయా హింసలను ఎదుర్కొన్నారు. ఆరంభములో కొంత సురక్షితంగా వున్నప్పటికి, తర్వాత హింసలను ఎదర్కొనక తప్పలేదు. ఈ కథకుడు ఇంకా ఇట్లు తెలిపెను. మిగిలిన వారిని అన్యారాధకులు పట్టుకొని లోహపు గొలుసులతో బంధించి వారిని మండుటెండలో నడిపించేవారు. అవిశ్వాసులు అలా వారందరిని ఇష్టము వచ్చినట్లు హింసించారు. వారిలో బిలాల్ కూడ ఒకరు. ఎందుకనగా వారు అల్లాహ్ తఆలా కొరకు సర్వమును కోల్పోయినారు. వారు తమ జాతి కొరకు నిరుపయోగముగా మారిరి. అవిశ్వాసులు వారిని బంధించి దుష్ట బాలులలకు అప్పగించేవారు. ఆ బాలలు వారిని మక్కా పర్వతములలో త్రిప్పేవారు. అప్పుడు బిలాల్ అహద్, అహద్ అనగా అల్లాహ్ ఒక్కడే అల్లాహ్ ఒక్కడే అని అనేవారు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబుసున్నత్, బాబ్ ఫజల్ సల్మాన్ వ అబి జర్‌వమిఖ్దాద్, హదీస్ సంఖ్య 150)

నేను చెప్పినట్లు వీరందరు కఠినమైన బాధలను భరించారు. అయినా కూడ వారిలో ప్రతి ఒక్కరు తమ విశ్వాసముపై నిలకడగా ఉన్నారు. బిలాల్ గురించి తెలుపబడిన కథనము ప్రకారము అందరికంటే ఎక్కువ వారే హింసలకు గురైనారు.

ఇంకా ఇట్లు తెలుపబడెను. బలహీనుడిగా భావించబడే, మక్కాలో తీవ్రమైన బాధలకు గురిచేయబడే విశ్వాసులలో హజ్రత్ సుహైబ్ రజి కూడ పరిగణింప బడేవారు. ( అత్తాబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 171,, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017) వారు చాలా బాధలను ఎదుర్కొన్నారు. మరొక కథనము మేరకు హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజిను ఎంతగా హింసించే వారనగా , ఏమి జరుగుతున్నదో వారికే అర్ధమయ్యేది కాదు. హజ్రత్ సుహైబ్‌రజి, హజ్రత్ అబూఫాయిద్ రజి, హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ రజిలతో పాటు ఇతర అనుచరులది కూడ ఇదే పరిస్థితి. కావున ఈ అనుచరుల గురించి ఈ సూక్తి అవతరించెను. సుమ్మ ఇన్న రబ్బక లిల్లజీన హాజరు మిమ్ బఅదిమా ఫుతినూ సుమ్మ జాహదు వ సబరూ ఇన్న రబ్బక మిన్ బఅదిహా లఘఫూరుర్రహీం (అన్నహల్ :111)


(అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 3, పుట 34, సుహైబ్ బిన్ సాన్నాన్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2001)

అనగా దుఃఖమనుభవించిన తరువాత ప్రస్థానము చేసిన వారి కొరకు, ధర్మ యుద్ధము చేసినవారికి, (తమ ప్రతిజ్ఞలపై) స్థిరముగా వుండువారికి నీ ప్రభువు నిశ్చయముగా (ఈ ప్రతిజ్ఞను పూర్తి చేసిన) వారికి క్షమాగుణ ప్రపూర్ణుడు, కారుణ్య మూర్తి (రుజువు)అగును.

మరొక కథనము ప్రకారము మదీనాకు ప్రస్థానము చేసిన వారిలో అందరికంటే చివరగా వచ్చిన వారు హజ్రత్ అలీ రజి, హజ్రత్ సుహైబ్ బిన్ సినాన్ రజి. రబీవుల్ అవ్వల్ మధ్య మాసంలో జరిగిన సంఘటన ఇది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాలో నివాసముండిరి. ఇంకా మదీనాకు చేరుకోలేదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 172, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017)

మరొక కథనము మేరకు హజ్రత్ సుహైబ్ రజి మదీనాకు వలసపోవుటకు బయలు దేరినప్పుడు అన్యారాధకుల సమూహము వారి రజిని వెంబడించెను. అప్పుడు వారు రజి తమ సవారి నుండి దిగి, విల్లులో వున్న బాణములన్నిటిని తీసి ఇట్లనిరి. ఓ ఖురైష్ వర్గమా! అనుభవజ్ఞులైన మీ విల్లుకారులలో నేనొకడినని మీకు తెలుసు. నా గద్గర వున్న






బాణములన్నింటితో మిమ్ములను కొట్టనిదే అల్లాహ్ ప్రమాణముగా మీరు నా వద్దకు చేరుకోలేరు. అనంతరం నా దగ్గరు ఏమి లేనంత వరకు నేను నా ఖడ్గముతో మిమ్ములను కొట్టెదను. కావున మీరు తలచినది చేసుకోండి. మీరు నా ధనమును ఆశిస్తున్నచో నా ధనమెక్కడున్నదో నేను మీకు చెప్పుతాను. బదులుగా మీరు నా దారిని వదిలి పెట్టండి అని హెచ్చరించిరి. అందుకు వారు సరే అన్నారు. కావున హ్రజత్ సుహైబ్ రజి వారికి ధనము ఎక్కడ ఉన్నదో తెలిపిరి. అలా హ్రజత్ సుహైబ్ రజి హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వలసల్లం ఈ వ్యాపారము అబూయహ్యాకు లాభము కలిగించెనని అనిరి. అనగా ఈ క్రయ విక్రయం లాభమునిచ్చెను. బదులుగా ఈ సూక్తి అవతరించినదని కథకుడు తెలిపెను. وَمِنَ النَّاسِ مَنْ يَّشْرِىْ نَفْسَهُ ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ ۭ وَاللّٰهُ رَءُوْفٌۢ بِالْعِبَادِ ۝۲۰۸

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 171–172, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017) అనగా అల్లాహ్ అనుగ్రహ సంప్రాప్తికి కొందరు తమ ఆత్మనే అమ్ముకొందురు. అల్లాహ్ (తన) దాసుల పట్ల అత్యంత కారుణ్యము కలవాడు.

మరొక కథమనములో ఇట్లు గలదు. హ్రజత్ సుహైబ్ రజి మక్కా నుండి ప్రస్థానము చేసి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వలసల్లం వద్దకు చేరుకొన్నారు. అప్పటికి హుజూర్ (స) ఖుబాలోనే ఉన్నారు. హుజూర్ (స) వెంట హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి కూడ ఉన్నారు. అనగా అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వలసల్లంతో పాటు హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి కూడ కూర్చొని యున్నారు. అప్పుడు హ్రజత్ కుల్సూమ్ బిన్ హదమ్ రజి తీసుకొచ్చిన తాజా ఖర్జూరములను వారి ముందు ఉంచెను. మార్గమధ్యలో హ్రజత్ సుహైబ్ రజికు కంటి సమస్య ఎదురయ్యెను. అనగా కనులలో బాధ కలిగెను. పైగా వారు బాగా ఆకలితో కూడ ఉన్నారు. ప్రయాణము వలన అలసటకు కూడ గురైనారు. ఖర్జూరములు తినుటకు హ్రజత్ సుహైబ్ రజి ముందుకు రాగా, హ్రజత్ ఉమర్ రజి ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సుహైబ్ రజి ను చూడండి. కంటి సమస్య ఉన్నప్పటికి కూడ ఇతను ఖర్జూరములు తింటున్నాడు. అందుకు వారు అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హాస్యముగా ఇట్లనిరి. నీ కంటి సమస్య వలన నీ కండ్లు వాచినవి. అయినను నువ్వు ఖర్జూరములు తింటున్నావా?. అప్పుడు హ్రజత్ సుహైబ్ రజి ఇట్లు సమాధానమిచ్చారు. నా కన్నులలో మంచిగా ఉన్నటు వంటి కన్ను భాగము నుండి నేను తింటున్నాను. బదులుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు చిందించారు. అనంతరం హ్రజత్ అబూబకర్ రజి తో హ్రజత్ సుహైబ్ రజి ఇట్లనిరి. మీరు నన్ను మీతో తీసుకెళ్ళు తానని వాగ్దానము చేసినారు. కాని మీరు కూడ నన్ను వదిలిపెట్టి వచ్చారు. ఖురైష్ నన్ను పట్టుకొని, నన్ను నిలువరించిరి. నేను నా ధనమును త్యాగము చేసినా ప్రాణమును, నా కుటుంబ సభ్యులను కొన్నాను. ఈ వ్యాపారము లాభసాటి అని హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. అప్పుడు ఈ సూక్తి అవతరించినది. వమినన్నాసి మన్ యష్రి నఫ్షహుబ్తి ఘాఅ మర్జాతిల్లాహి వల్లాహు రవూఫున్ బిల్ ఇబాద్ (బఖ్రాహ్: 208)

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 171–172, సుహైబ్ బిన్ సన్నాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017)

అనగా అల్లాహ్ అనుగ్రహ సంప్రాప్తికి కొందరు తమ ఆత్మనే అమ్ముకొందురు. అల్లాహ్ (తన) దాసుల పట్ల అత్యంత కారుణ్యము కలవాడు.

హ్రజత్ సుహైబ్ ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త! సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఒక ముద్ద్ అనగా సుమారు అరకిలో పిండిని సద్దిగా తీసుకొని బయలు దేరితిని. దానిని నేను అబ్వా ప్రాంతములో కలిపి తిన్నాను. దానితోనే నేను మీ వద్దకు చేరుకొన్నాను. అనగా ఈ ప్రయాణములో కొద్ది అహారము మాత్రమే తిన్నాను అని అర్థం.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 172, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017)

వీరి గురించి హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు తెల్పిరి:

సుహైబ్ ఒక సంపన్నుడు. వీరు వ్యాపారము చేసేవారు. మక్కాలోని పలుకుబడి గల వ్యక్తులలో కూడ వీరు పరిగణింప బడేవారు. వారు ధనవంతులైనను, బానిస కాకుండా స్వతంత్రులైనను ఖురైష్‌లు వారిని పట్టుకొని స్పృహ తప్పి పడిపోయేటట్లు కొట్టేవారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసి మదీనాకు చేరుకున్నప్పుడు సుహైబ్ రజి తాను కూడ మదీనాకు వలసపోవాలని భావించారు. కాని మక్కా ప్రజలు వారిని అడ్డుకొని వారితో ఇట్లనిరి. మీరు మక్కాలో సంపాదించిన ధనమును మీరు బయటికి ఎలా తీసుకెళ్లగలరు. కావున మేము నిన్ను మక్కా నుండి వెళ్ళనివ్వము. అందుకు సుహైబ్ రజి నేను ఈ ధనమంతా మీకు వదిలి పెట్టినచో మీరు నన్ను వెళ్ళనివ్వగలరా అని అడుగగా వారు ఆవిషయమును ఒప్పుకొన్నారు. కనుక వారు తమ మొత్తం ధనమును మక్కా వారికి అప్పగించి ఒట్టి చేతులతో మదీనాకు చేరుకొన్నారు. అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొన్నారు. హుజూర్ సల్లం ఇట్లనిరి. సుహైబ్! నీ వ్యాపారము గత వ్యాపారములన్నిటి కంటే లాభసాటిగా వున్నది. అనగా గతములో నువ్వు వస్తువులకు బదులు నగదు పొందేవాడివి. కాని ఇప్పుడు నగదుకు బదులు నువ్వు విశ్వాసమును పొందావు.

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 194–195)

హ్రజత్ సుహైబ్ రజి మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరియు హ్రజత్ హారిస్ బిన్ సిమ రజిల మధ్య సోదర బంధము ఏర్పాటు చేసిరి. హ్రజత్ సుహైబ్ రజి బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 39, సుహైబ్ బిన్ సన్నాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016)

హ్రజత్ ఆయిజ్ బిన్ అమ్రూ ఇట్లు ఉల్లేఖించారు. హ్రజత్ సల్మాన్ రజి, హ్రజత్ సుహైబ్ రజి, హ్రజత్ బిలాల్ రజి ప్రజలలో కూర్చొని ఉండగా వారి వద్ద నుండి అబూసుఫ్యాన్ బిన్ హరబ్ వెళ్లిపోయెను. అల్లాహ్ తఆలా ఖడ్గములు ఇంకా అల్లాహ్ శత్రువులను హతమార్చలేదు అని ప్రజలు అతనిని చూస్తూ అన్నారు. అప్పుడు హ్రజత్ అబూబకర్ ఇట్లనిరి. మీరు ఖురైష్‌లోని పెద్ద నాయకుని గురించి ఇట్లందురా! ఈ విషయము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలుపబడెను. ఓ అబూబకర్! నువ్వు బహుశా వారిని ఆగ్రహానికి గురి చేశావు, నువ్వు వారిని ఆగ్రహానికి గురి చేసినచో నువ్వు నీ పవిత్ర అల్లాహ్ తఆలాను ఆగ్రహానికి గురి చేసినట్లు అగునని వారు సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. కావున హ్రజత్ అబూబకర్ వారి వద్దకు తిరిగి వెళ్లి, ఓ సోదరులారా! మీరు బహుశ కోపానికి గురైనారా ? అని ప్రశ్నించగా, అందుకు వారు ఓ అబూబకర్! అల్లాహ్ మిమ్ములను క్షమించుగాక! అని సమాధానమిచ్చారు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6, పుట 885, హదీస్ ఆయిజ్ బిన్ అమ్రూ ఆలిముల్ కుతుబ్ బెహ్రూత్ 1998)

హ్రజత్ సుహైబ్ రజి ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి

R. Subbarao
MARKETING HEAD

GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

వసల్లం పాల్గొన్న ప్రతి యుద్ధములో నేను పాల్గొన్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకొన్న ప్రతి బైఅత్ ప్రతిజ్ఞలో నేను పాల్గొన్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిన ప్రతి యుద్ధములో నేను పాల్గొన్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న ప్రతి యుద్ధములో నేను పాల్గొన్నాను. నేను వారికి కుడి వైపు, ఎడమ వైపు వుండేవానిని. ఎదుటి నుండి ప్రజలు ప్రమాదమును భావించినప్పుడు నేను ప్రజల ముందు వుండేవాడిని. వెనుక నుండి ప్రజలు ప్రమాదమును భావించినప్పుడు నేను ప్రజల వెనుక వుండేవాడిని. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు శత్రువుల మధ్య వుండే పరిస్థితిని నేనెన్నడు రానివ్వలేదు. ఇదే పరిస్థితిలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు.

(అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ, సంపుటి 3, పుట 35, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2001)

హజ్రత్ సుహైబ్ రజి వృద్ధాప్యములో ప్రజలను ప్రోగు చేసి ఎంతో ఆనందముగా తమ యుద్ధ ఘనకార్యముల ఆసక్తికర సంఘటనలను వినిపించేవారు.

(సీరతుస్సహాబ సంపుటి 2, పుట 268, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ ఇషాఅత్ ఉర్దూ బాజార్ కరాచి)

హజ్రత్ సుహైబ్ రజి భాషపరంగా అజ్మీ అయినందున అరబ్బుల వంటి సాహిత్యములో మాట్లాడలేక పోయేవారు. జైద్ బిన్ అస్లమ్ రజి తమ తండ్రి మాధ్యముగా ఇట్లు ఉల్లేఖించారు. నేను హజ్రత్ ఉమర్ రజి వెంట వెళ్లితిని. ఆలియా ప్రాంతములో వున్నటువంటి హజ్రత్ సుహైబ్ రజి తోటలోకి వారు ప్రవేశించారు. హజ్రత్ ఉమర్ రజిను చూడగానే హజ్రత్ సుహైబ్ రజి యన్నాస్, యన్నాస్ అని పిలిచిరి. బహుశా సుహైబ్ రజి అన్నాస్ అని పిలుస్తున్నారని హజ్రత్ ఉమర్ రజి భావించారు. ఆపై ఇతనికి ఏమైనది?, ఇతడు ప్రజలను ఎందుకు పిలుస్తున్నాడని హజ్రత్ ఉమర్ రజి అడిగి తెలుసుకొనగా, కథకుడు ఇట్లు తెలిపెను. వీరు యూహనస్ నామము గల తమ బానిసను పిలుస్తున్నారని నేను సమాధానమిచ్చాను. నత్తి వలన వారు అలా పిలుస్తున్నట్లుగా వినిపించింది. అనంతరం అక్కడ మాటా మంతీ జరిగెను. హజ్రత్ ఉమర్ రజి ఇట్లనిరి. ఓ సుహైబ్! మూడు విషయములు తప్ప నీలో ఎలాంటి లోపమును నేను చూడలేదు. అవి నీలో లేకున్నచో నేను మరెవ్వరికి నీపై ప్రధాన్యత ఇచ్చేవాడిని కాదు. నీ భాష అజ్మీ అయినను నువ్వు తనను తాను అరబ్బుడవని చెప్పుకుంటున్నావు. నువ్వు నీ ఉర్ఫ్ అబూయహ్యా అని చెప్పుకుంటావు. అదొక ప్రవక్త పేరు. నువ్వు నీ ధనమును వృథా ఖర్చు చేస్తావు. అందుకు హజ్రత్ సుహైబ్ రజి ఇట్లు సమాధానమిచ్చారు. నేను నా ధనమును వృథా ఖర్చు చేయడం లేదు. అవసరమున్న చోట మాత్రమే ఖర్చు చేస్తున్నాను. నా ఉర్ఫ్ విషయంలో చెప్పదలచినదేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా నాకు అబూ యహ్యా అని ఉర్ఫ్ పెట్టారు. కావున నేను దానిని ఎన్నడు విడిచి పెట్టను. నేను అరబ్బుడనని చెప్పుకునే విషయమునకు సమాధానమేమనగా నన్ను నా బాల్యములో రోములు బంధించి తమతో తీసుకెళ్ళారు. అందుకే నేను వారి భాషను నేర్చుకున్నాను. వాస్తవానికి నేను నమర్ బిన్ ఖాసిద్ తెగకు చెందిన వాడను.

హజ్రత్ సుహైబ్ రజిను హజ్రత్ ఉమర్ రజి చాలా అభిమానించే వారు. వారి గురించి చాలా గొప్పగా భావించేవారు. హజ్రత్ ఉమర్ రజి గాయపడినప్పుడు వారిట్లు మరణ వాంగ్మూలమునిచ్చారు: నా అంత్యక్రియ ప్రార్థన సుహైబ్ రజి చదివించును. సలహా సమితి సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చి ఖలీఫాను ఎన్నుకునేంత వరకు మూడు రోజుల వరకు ముస్లిములకు వీరే నమాజ్ చదివింతురు.

హజ్రత్ సుహైబ్ రజి హిజ్రి 38వ సంవత్సరములో షవ్వాల్ నెలలో మృతి చెందారు. మరికొందరి అభిప్రాయము మేరకు హిజ్రి 39వ సంవత్సరములో మృతి చెందారు. మరణించినప్పుడు హజ్రత్ సుహైబ్ రజి వయసు 73 సంవత్సరములుండెను. మరికొందరి అభిప్రాయము ప్రకారము 70 సంవత్సరములుండెను. వీరు మదీనాలో సమాధి చేయబడ్డారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 41, సుహైబ్ బిన్ సన్నాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016).

ప్రస్తావించబడుతున్న మరో అనుచరుడి పేరు హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి. హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ వంశపు బనూ హారిస్ కుటుంబానికి చెందినవారు. వారి తండ్రి పేరు రబిఇ బిన్ అమ్రూ కాగా, తల్లి పేరు హుజైల బిన్త్ హంబా. హజ్రత్ సఅద్ రజికు ఇద్దరు భార్యలు ఉండేవారు. ఒకరి పేరు ఉమ్రా బిన్త్‌హజమ్ కాగా, రెండవ భార్యపేరు హబీబ బిన్త్ జైద్. హజ్రత్ సఅద్ బిన్ రబిఇకి ఇద్దరు కుమార్తెలు గలరు. ఒక కుమార్తె పేరు ఉమ్మే సఅద్ కాగా, మరొక చోట వీరి పేరును ఉమ్మే సయీద్‌గా పేర్కొనడం జరిగింది. వారి అసలు పేరు జమీలా.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 395, సంపుటి 8, పుట 303, ఉమ్మే అమ్మారత్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017) (ఉమ్దతుల్ ఖారి సంపుటి 20, పుట 216, దారుల్ అహాయ అత్తారాసుల్ అరబి, బెహ్రూత్ 2003)

హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి మూర్ఖత్వపు కాలంలోనే చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. వాస్తవానికి ఆ కాలంలో చాలా తక్కువ మందే చదవడం వ్రాయడం నేర్చుకునేవారు. హజ్రత్ సఅద్ రజి బనూ హారిస్ వంశస్థుల పర్యవేక్షకుడు కూడ. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి కూడ ఈ వంశస్థుల పర్యవేక్షకుడే. హజ్రత్ సఅద్ రజి మొదటి బైఅత్ అక్బా మరియు రెండవ అక్బాలో కూడ పాల్గొన్నారు.

(ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 214, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016)

మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజి మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. సహి బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: మేము మదీనాకు చేరుకున్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజిను పరస్పరం సోదరులుగా ప్రకటించినారు. అప్పుడు సఅద్ బిన్ రబిఇ రజి నాతో " నేను అన్సార్ తెగలో ధనవంతుడిని. కావున నేను నా సగం ధనమును నీకు పంచిఇస్తాను. నాకు ఇద్దరు భార్యలున్నారు. వారిలో ఎవరిని నీవు ఇష్టపడిన కూడ నేను వారికి విడాకులు ఇచ్చెదను. వారి నిర్ణయిత గడువు ముగిసిన తరువాత వారితో నీవు వివాహం చేసుకొనుము" అని అన్నారు. ఆ మాటలు విన్న తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి హజ్రత్ సఅద్ రజితో వాటి అవసరం నాకు లేదు. నేను వ్యాపారం చేసుకొనుటకు ఇక్కడ ఏమైన మార్కెట్ ఉన్నదా? లేదా? తెల్పుము అని సమాధానమిచ్చెను. అందుకు హజ్రత్ సఅద్ రజి దగ్గర్లోనే ఖైన్‌ఖఅకు చెందిన మార్కెట్ గలదని తెలిపెను. ఈ విషయం తెలుసుకున్న అబ్దుర్రహ్మాన్ రజి ప్రతి రోజు ఉదయం మార్కెట్‌కు వెళ్ళేవారు, పన్నీర్ మరియు నెయ్యి తీసుకవచ్చి వ్యాపారం చేసేవారు. అలా ప్రతి రోజు మార్కెట్‌కు వెళ్ళేవారు. కొన్ని రోజుల గడిచిన తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి సమావేశానికి

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాక్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

వచ్చారు. వారి దుస్తువులపై జాఫ్రాన్ అంటిన మరకలు కనిపించెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమావేశంలో కూర్చొనెవారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారికి వివాహం జరిగినదా? లేదా? అనే విషయం తెలియదు. కాని జాఫ్రాన్ మరకలను చూసి వారికి వివాహమైనదని గ్రహించారు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారిని నీవు వివాహం చేసుకున్నావా? అని ప్రశ్నించగా, అవునని సమాధానమిచ్చారు. ఎవరిని వివాహం చేసుకున్నావు? అని మరల ప్రశ్నించగా, అన్సార్ తెగకు చెందిన ఒక మహిళను అని సమాధాన మిచ్చారు. అందుకు హుజూర్ (స) మెహర్ ఎంత చెల్లించావు అని అడుగగా, వారు బంగారపు ఒక బంగారపు గింజ లేదా ఒక గింజకు సరిపడ బంగారమని సమాధానమిచ్చారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మేక మాంసంతోనైన వలీమా చేసుకొమ్మని తెల్పినారు.

(సహి బుఖారి, కితాబుల్ బయి, బాబ్ మా జాఅ ఫి ఖౌలిల్లాహి అజ్జవ జల్లా ఫ ఇజా ఖజైయిత అస్సలాతు... హదీస్ సంఖ్య 2048)

వారి స్థోమతను బట్టి వారిని వలీమా పంక్తి పెట్టమని సూచించారు. హజ్రత్ సఅద్ బిన్ రబీఇ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. కాని ఉహద్ యుద్ధములో అమరులైనారు. ఉహద్ యుద్ధ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ బిన్ రబీఇ రజి ఏ పరిస్థితిలో ఉన్నాడో ఎవరు కనుకొని వచ్చెదరు అని ప్రశ్నించగా, ఒకరు నేను కనుక్కొని వచ్చెదనని సమాధానమిచ్చెను. అలా వారు మృతుల మధ్యలో వారిని అన్వేషించుచుండగా, హజ్రత్ సఅద్ రజి ఆ వ్యక్తిని చూసి ఎవరిని గూర్చి అన్వేషిస్తున్నావు అని అడిగెను. అందుకు ఆ వ్యక్తి నీవు ఏ స్థితిలో ఉన్నావో తెలుసుకొని రమ్మని నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపెను అని సమాధానమిచ్చెను. అప్పుడు హజ్రత్ సఅద్ రజి ఆ వ్యక్తితో ఇట్లనెను. ముందుగా ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో నా సలాంలు తెలుపుము. ఆపై నాకు బర్ఛీ వలన 12 గాయాలు అయినాయని, నాతో పోరాడు వారు నరకానికి చేరుకున్నారని అనగా నాతో ఎవరు పోరాడిన నేను వారిని హతమార్చినాను అని తెల్పుము. ఆపై నా జాతి వారికి " ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులై మీలో ఎవరైన సజీవంగా ఉన్నచో దేవుని వద్ద మీరు ఎలాంటి సాకును చూపలేరని" ఈ సందేశాన్ని అందించుము అని కూడ తెలిపెను. వారి స్థితిగతులను తెలుసుకొనుటకు వెళ్ళిన వ్యక్తి హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి అని చెప్పుకోవడం జరుగుతుంది. హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో ఇట్లనెను. నీవు నా జాతి వారి వద్దకు వెళ్ళి హజ్రత్ సఅద్ రజి మీకు " అల్లాహ్‌కు భయపడుము, మరొక కథనములో ఈ విధముగా గలదు. అక్బా రోజు రాత్రి మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానాన్ని గుర్తుతెచ్చుకొనుము. దేవునిపై ప్రమాణం! మీ కన్నులు కదులుచున్న వేళలో అనగా మీరు ప్రాణాలతో ఉన్న సమయంలో ఒకవేళ అవిశ్వాసులు రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం వైపు దూసుకెళ్ళినచో దేవుని సన్నిదిలో మీ ఏ సాకు కూడ పనికి రాదని గుర్తుంచుకొనుము. దేవుని సన్నిదిలో ఎలాంటి సాకు పనిచేయదు" అనే సందేశాన్ని ఇచ్చాడని తెల్పుము అని కోరెను. అప్పుడు హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఇలా తెల్పినారు. నేను ఇంకా అక్కడే ఉన్నాను. అనగా హజ్రత్ సఅద్ రజి వద్దనే ఉన్నాను. ఆ క్షణంలోనే హజ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి మృతి చెందారు. ఆ సమయంలో గాయాలతో కొట్టుమిట్టాడు తుండిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని వారి పరిస్థితి ఇలా ఉండెను, వారితో ఈ ఈ విషయాలు మాట్లాడడం జరిగింది. వారు ఈ స్థితిలో మృతి చెందారని అన్ని విషయాలను తెలిపాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ వారిని కరుణించుగాకా!, వారు ప్రాణాలతో ఉన్నప్పుడు మరియు మరణ సమయంలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శ్రేయోభిలాషిగానే ఉన్నారు. హజ్రత్ సఅద్ బిన్ రబీఇ రజిను మరియు హజ్రత్ ఖారిజ బిన్ జైద్ రజిను కలిపి ఒకే సమాదిలో సమాది చేయడం జరిగింది.

(అత్తాబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 396, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2017) ( అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 157, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2010) ( ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 432–433, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2016).

రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు హజ్రత్ సఅద్ రజి అమరత్వంను గూర్చి తెల్పుచూ ఈ విధముగా వ్రాసారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మైదానంలోకి చేరుకొని మృతుల శవాలను గుర్తించుచుండిరి. ఆ సమయంలో ముసల్మానుల ముందు ఉన్నటు వంటి దృశ్యము వారి కన్నుల వెంట రక్తపు చుక్కలు కారుతునట్లు ఉండెను. అనగా యుద్ధము ముగిసింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ గాయపడ్డారు. అయినా కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మైదానంలోకి వచ్చారు. అమరుల శవాలను గుర్తించు కార్యక్రమములో మరియు గాయపడిన వారికి చికిత్స ఎలా అందించాలి?, మృతి చెందిన వారిని ఏ విధముగా సమాధి చేయాలి? అనే అంశంలో లీనమైపోయారు. మొత్తానికి ఆ సమయంలో ముసల్మానుల ముందు చాలా భయంకరమైన స్థితి నెలకొనెను. కన్నుల వెంట రక్తపు చుక్కలు కారునట్టి దృశ్యమది. 70 మంది ముసల్మానులు రక్తపు మడుగులో, మట్టిలో నిర్జీవ స్థితిలో మైదానంలో పడియున్నారు. అరబ్‌కు చెందినటు వంటి మృతుల అవయవాలను కోసివేయు ఆచారము వలన అక్కడి దృశ్యాలు భయాందోళనలను సృష్టిస్తున్నాయి. అనగా వీరు కేవలం అమరులు కావడమే గాకుండా వీరి అవయవాలను కోసివేయడం జరిగింది. వారి శరీర భాగాలను కోసివేయడం జరిగింది. వారి రూపములను గుర్తుపట్టకుండా చేయడం జరిగింది. మరల వారిట్లు వ్రాసారు. ఆ మృతులలో కేవలం 6గురు మాత్రమే వలసవాదులు గలరు. మిగిలిన వారందరు అన్సార్‌కు చెందినవారే. ఖురైషలలో 23 మంది మరణించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పిన్నాన మరియు పాలు త్రాగిన దృష్ట సోదరుడైన హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ శవం వద్దకు చేరుకోని చూడగా, నిస్సహాయ స్థితి చేరుకున్నారు. ఎందుకనగా దౌర్జన్యురాలైన అబుసుఫ్యాన్ భార్య హిందా వారి శవాన్ని చాలా దారుణంగా గుర్తుపట్టలేని విధముగా కోసివేసింది. కొద్ది సమయం వరకు హుజూర్ (స) మౌనంగానే ఉండిపోయారు. వారి ముఖములో కోపం, బాధ రెండు కనిపించసాగెను. కొన్ని క్షణాల వరకు హుజూర్ (స) మక్కాకు చెందిన ఆ క్రూర మృగాలకు కూడ ఇలా శిక్షించనంత వరకు వారిలో మార్పు రాదు, వారికి కనువిప్పు కలుగదు అనే ఆలోచనలో మునిగిపోయారు. కాని వారు ఆ ఆలోచనల నుండి బయటికి వచ్చి, సహనంను పాటించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దురాచారాన్ని అనగా అవయవాలను కోసివేసే విధానమును, రూపు రేఖలను గుర్తుపట్టని విధముగా చేయు దురాచారమును ఇస్లాంలో పూర్తిగా రద్దుచేశారు. మరల ఇట్లనిరి: శత్రువులు ఎంత దారుణానికి ఒడిగట్టిన కూడ మీరు మాత్రం ఇలాంటి దురాచారాన్ని ఆచరించకూడదు. పుణ్యము, ఉపకారమును అనుసరించగలరు. హుజూర్ (స) గారి మేనత్త సఫియా బిన్తె అబ్దుల్


ఇమామ్ వాఖ్యములు

"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ఇమామ్ వాఖ్యములు

"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ముత్తలిబ్ తన సోదరుడైన హంజాను చాలా అభిమానించేవారు. వారు కూడ ముసల్మానుల బాధలను గూర్చి విన్న తరువాత మదీనా నుండి బయటికి వచ్చారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మేనత్త కుమారుడు జుబైర్ ఇబ్నుల్ అవామ్‌తో మీ మేనమామను మీ తల్లికి చూపించకుము అని తెలియజేశారు. కాని సోదరి ప్రేమ ఎన్నడు శాంతించును. హజ్రత్ హంజా శవమును చూడకూడదని కుమారుడు ఎంత వారించినను, ఎందుకనగా వారి శవమును కోసివేశారు. వారు వినలేదు. పైగా హజ్రత్ హంజా శవమును చూపమని పట్టుబట్టారు. చివరికి నేను సహనంను ప్రదర్శిస్తాను, ఎలాంటి బాధతప్త పదాలను ఉచ్చరించను అని వాగ్దానం చేసిన తరువాత వారికి అనుమతించగా, వారు వెళ్ళి తన సోదరుడి శవమును చూసి కేవలం ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పఠించి, మౌనంను ప్రదర్శించారు.

మరల ఇలా వ్రాసారు: ఖురైష్‌లు ఇతర అనుచరుల శవాలను కూడ కోసివేసి అందవిహీనంగా మార్చారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ హజష్ గారి శవపు అవయవాలను కూడ కోసివేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక శవము నుండి మరొక శవము వద్దకు వెళ్ళిన ప్రతిసారి హుజూర్ (స) ముఖములో బాధ, ఆవేదనతో కూడ చిహ్నాలు కనిపించేవి. బహుశా ఈ సందర్భములోనే ఎవరైన వెళ్ళి అన్సార్ నాయకుడైన సఅద్ బిన్ రబిఇ రజి ఏ స్థితిలో ఉన్నాడో అమరుడైనాడా? లేకా ప్రాణాలతో ఉన్నాడా? చూసి రమ్మని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించడం జరిగింది. ఎందుకనగా యుద్ధములో వారు శత్రువుల భర్భీల మధ్యలో క్లిష్టమైన స్థితిలో ఉండడాన్ని హుజూర్ (స) చూశారు. హుజూర్ (స) ఆదేశము మేరకు మరొక అన్సార్ అనుచరుడు ఉబై బిన్ కఅబ్ రజి వెళ్ళిరి. మైదానంలో సఅద్ కోసం చుట్టు ప్రక్కల అన్వేషించిన ఎలాంటి ప్రయోజనం లేకుండెను. చివరికి వారు సఅద్ పేరును గట్టిగా పిలువడం ప్రారంభించెను. అయినా ఎలాంటి ఫలితము లేకుండెను. నిరాశతో తిరిగి వస్తున్న సమయంలో వారికి ఒక ఆలోచన తట్టింది. నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుతో పిలిచినచో బహుశా ఫలితము ఉండవచ్చును అని భావించెను. ముందుగా కేవలం వారి పేరునే పిలిచారు. ఆ తరువాత ఆం సల్లల్లాహు అలైహి వసల్లం మాధ్యమంతో నిన్ను అన్వేషించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపించారని గట్టిగా అరిచెదను అని నిశ్చయించుకొనెను. కావున ఈ క్రమంలోనే వారు సఅద్ బిన్ రబిఇ నీవు ఎక్కడ ఉన్నావు?. నిన్ను అన్వేషించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పంపినారని గట్టిగా అరిచెను. ఆ అరుపు వలన కొన ఊపిరితో ఉన్న సఅద్ శరీరంలో కరెంట్ ప్రవహించినట్లైనది. శవాల మధ్యలో కొన ఊపిరితో పడిపోయి ఉన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు వినగానే ఒక్కసారిగా శరీరంలో కదలిక వచ్చింది. వారు వెంటనే కాని నెమ్మదిగా సమాధానమిచ్చారు. ఎవరు మీరు? నేను ఇక్కడ ఉన్నాను. ఉబైబిన్ కఅబ్ శ్రద్ధగా చూడగా కొద్ది దూరంలోనే ఉన్నటు వంటి శవాల మధ్య కొన ఊపిరితో, ప్రాణాలు విడుచుటకు సిద్ధముగా ఉన్నారు. ఉబైబిన్ కఅబ్ రజి వారితో నీ స్థితిని హుజూర్ (స)కు తెలియజేయుటకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను నీ వద్దకు పంపినారు అని సమాధానమిచ్చెను. అందుకు సఅద్ రజి ఇలా తెలిపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నా సలాంలు తెలుపుము. ఆపై దేవుని ప్రవక్తలకు వారి అనుచరుల త్యాగాలు, స్వచ్ఛత వలన వారికి లభించునట్టి పుణ్యమును ఇతర ప్రవక్తల కన్న ఎక్కువగా లభించునట్లు చూడుగాకా!. హుజూర్ (స) కన్నులకు చల్లదనమును ప్రసాదించుగాకా! అని దుఆ చేసెను. ఆ తరువాత ఓ నా సోదరుడా! ముసల్మానులకు కూడ నా సలాంలు అందజేయుము. ఆపై నా జాతి వారికి ఈ విషయాన్ని తెలియజేయుము. ఒకవేళ మీరు ప్రాణాలతో ఉండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదైన బాధ కల్గినచో దేవుని వద్ద చెప్పుకోవడానికి ఎలాంటి సాకు ఉండదు. ఇలా తెల్పి సఅద్ కన్ను మూసెను.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 500-501)

హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు కూడ ఈ ఘటణను తమదైన శైలిలో ఈ విధముగా వివరించారు. ఉహద్ యుద్ధములో ఒక సంఘటన జరిగింది. యుద్ధము తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైబిన్ కఅబ్ రజిను గాయపడిన వారిని చూసి రమ్మని పంపించారు. వారు అలా గాయపడిన వారిని అన్వేషిస్తూ చివరికి హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి వద్దకు చేరుకున్నారు. అప్పటికే వారు చాలా తీవ్రమైన గాయాలపాలైనారు. కొన ఊపిరితో ఉన్నారు. వారు హజ్రత్ సఅద్ రజితో మీరు మీ అనుచరులకు లేదా మీ కుటుంబ సభ్యులకు ఏదైన సందేశాన్ని ఇవ్వాలను కున్నచో నాకు ఇవ్వండి నేను అందిస్తాను అని తెలిపెను. హజ్రత్ సఅద్ రజి చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నారుః ఎవరైన ముసల్మానులు ఇటువైపు వచ్చినచో సందేశము ఇవ్వాలనే నేను ఎదురు చూస్తున్నాను. నా సందేశాన్ని తప్పకుండా చేరవేయుదునని నీవు నా చేతిలో చెయ్యి వేసి వాగ్దానం చేయుము. అలా వారు వవాగ్దానం తీసుకున్న తరువాత వారు ఈ సందేశాన్ని ఇచ్చారు. నా ప్రియమైన మిత్రుడా!. ముసల్మానులకు నా సలాంలు తెలుపుము. నా జాతి వారికి, నా బంధువులకు ఈ విధముగా తెలుపుము. మన మధ్యలో ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా యొక్క ఒక గొప్ప న్యాసము.మేము మా ప్రాణాలను అర్పించి ఆ న్యాసమును కాపాడుతూ వచ్చాము. ఇక మేము వెళ్ళిపోవుచున్నాము. ఇక మేము వెళుౖ చున్నాము, ఈ ప్రపంచమును వదిలి వెళ్ళిపోవుచున్నాము. కావున ఈ న్యాసమును రక్షించుకోవలసిన బాధ్యత ఇక మీకు అప్పగించుతున్నాము. పొరపాటున కూడ మీరు ఈ న్యాసపు రక్షణలో ఎలాంటి బలహీనత చూపకూడదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హ్ ఈ సంఘటణను వివరించిన తరువాత మరల ఇలా తెల్పినారు. చూడండి! ఇలాంటి సమయంలో ఇక తాను మరణిస్తున్నాననే ఆలోచన ఎవరి మనస్సుకైన తట్టినచో వెంటనే నా భార్య ఎలా ఉంటుంది?, నా పిల్లలను ఎవరు చూసుకుంటారు? అని ఆలోచించును. కాని ఈ అనుచరుడు మాత్రం ఇటువంటి ఏ సందేశమును ఇవ్వలేదు. కేవలం మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడు క్రమంలో ప్రాణాలు వదిలి వేస్తున్నాము. కావున మీరు కూడ ఈ మార్గంలోనే మమ్ము అనుసరించండి అని మాత్రమే తెలిపెను. అన్నిటి కంటే ముఖ్యమైన పని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుకోవడం. మరల ఇలా వ్రాసారు: వారిలో ఈ విశ్వాసపు బలమే గలదు. ఆ బలం ద్వారానే వారు ప్రపంచాన్ని తల క్రిందులుగా మార్చారు. ఖైసర్, క్రిస్రాల సింహాసనాలనే తిరిగి వేశారు. రోమ్‌కు చెందిన ఖైసర్ వీరు ఎలాంటి వారు? అని ఆశ్చర్యపోయాడు. మరోవైపు కిస్రా తన సైన్యాధ్యక్షుడికి ఒకవేళ నీవు అరబ్‌లను ఓడించనిచో తిరిగి వచ్చి, గాజులు వేసుకొని ఇంట్లో కూర్చో అని దూషించెను. అంతేగాకా అతడు తన సైన్యాధిపతులతో పేద తినే వారిని కూడ నీవు అడ్డుకోలేక పోవుచున్నావా? అని హెచ్చరించెను. వారు సాధరణమైన మానవులు. తినడానికి తిండి కూడ లభించేది కాదు. ఏది దొరుకుతే అదే తినేవారు. అందుకు వారి సైన్యాధిపతులు అసలు వీరు మనుషులే కారు, వీరు ఏదో ఒక విపత్తుకర్తలు, ఖడ్గాలు, బర్భీలపై నుండి దూకుతూ ముందుకు వస్తున్నారు. ఇంతటి ఉత్సాహం, ఉద్రేకములు గల వారిని మేము ఎలా ఓడించగలము? అని సమాధామును పంపినారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 338)

ఒకసారి హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి గారి కుమార్తె ఉమ్మే సఅద్ రజిహజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చారు. అందుకు వారు ఆమే కోసం తన దుప్పటిని పరిచారు. అక్కడికి వచ్చిన హజ్రత్ ఉమర్ రజి ఈమే ఎవరు? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఈమే నాకన్న, నీ కన్న గొప్ప వ్యక్తిత్వం గల వారి కుమార్తే అని సమాధానమిచ్చెను. మరల హజ్రత్ ఉమర్ రజి ఓ ప్రవక్త గారి ఖలీఫా! ఈమే ఎవరు? అని ప్రశ్నించెను. హజ్రత్ అబూబకర్ రజి మరల ఈమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో అమరుడై, నీ కన్న, నా కన్న ముందుగా స్వర్గంలో గృహాన్ని ఏర్పాటు చేసుకున్న మిత్రుడి కుమార్తే అని సమాధానమిచ్చారు.

(అల్ అసాబ సంపుటి 2 పుట 315, సఅద్ బిన్ రబిఇ, దారుల్ ఫికర్ బైరూత్ 2001).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా తెల్పినారు: హజ్రత్ సఅద్ బిన్ రబిఇ గారి భార్య తన ఇద్దరు కుమార్తెలను తన వెంట పెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! ఈ ఇద్దరు సఅద్ బిన్ రబిఇ రజి కుమార్తెలు. వారు మీతో పాటు యుద్ధం చేస్తూ ఉహద్ యుద్ధంలో అమరులైనారు. వీరి పిన్నానలు వీరి ఇద్దరి సంపదను కూడ తీసుకున్నారు. అనగా హజ్రత్ సఅద్ రజి ఆస్తిని వారి తమ్ముళ్ళు తీసుకున్నారు. వారి పిల్లలకు ఏమియు వదలలేదు. ఈ ఇద్దరి కోసం వారు ఆస్తిని వదలలేదు. వీరి వద్ద ఆస్తి లేకున్నచో వీరికి ఎన్నటికి వివాహం జరుగదు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో అల్లాహ్ తాలా తీర్మాణం చేయును అని తెల్పినారు. ఆ తరువాత వారసత్వంను గూర్చిన ఆదేశాలు అవతరించాయి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇద్దరు పిన్నానలను పిలిపించి “సఅద్ వదిలి వెళ్ళిన ఆస్తిలో నుండి సఅద్ కుమార్తెలకు 1/3 వంతు ఆస్తిని ఇవ్వండి, వారి తల్లికి 1/8 వంతు ఆస్తిని ఇవ్వండి. మిగిలిన ఆస్తి మీకు చెందుతుంది.” అని ఆదేశించారు.

(సునన్ తిర్మిజి, కితాబుల్ ఫరాయిజ్, బాబ్ మా జాఅ ఫి మిరాసు అల్ బనాత్, హదీస్ సంఖ్య 2092)

ఈ సంఘటనను గూర్చి వివరముగా తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ సఅద్ రజి ఒక సంపన్న కుటుంబానికి చెందిన వారు. రుచికరమైన అహారమును భుజించేవారు. తమ తెగలో ఒక ప్రత్యేక స్థాయిని కల్గి యుండేవారు. వారికి కొడుకులు లేకుండెను. కేవలం ఇద్దరు కుమార్తెలు, ఒక భార్య గలదు. అప్పటి వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై వారసత్వానికి సంబంధించి ఎలాంటి నూతన ఆదేశాలు అవతరించలేదు. అనుచరులలో అరబ్ ప్రాచీన సిద్ధాంతము మేరకు ఆస్తి పంపకాలు జరిగేవి. మృతి చెందిన వ్యక్తికి కుమారుడు లేనిచో అతని రక్త సంబంధీకులు అతని ఆస్తిని ఆధిన పర్చుకునేవారు. వితంతువులు, మృతుల కుమార్తెలు ఖాళిగా ఉండేవారు. అందుకే హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి అమరుడైన తరువాత వారి సోదరులు వారి ఆస్తిని ఆధీన పర్చుకున్నారు. ఫలితముగా వారి వితంతు భార్య మరియు కుమార్తేలు నిరాశ్రయిలైనారు. ఈ చర్యవలన బాధపడిన హజ్రత్ సఅద్ రజి భార్య తన కుమార్తెలను తీసుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనెను. జరిగినందతయు వివరించి తన బాధను వెల్లడించుకుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారి బాధతప్త గోడు వినగా మనస్సు చలించినది. కాని అప్పటి వరకు వారిపై అల్లాహ్ తాలా నుండి ఎలాంటి నూతన ఆదేశాలు అవతరించనందున సహనం పాటించండి, దేవుని ఆదేశాలు అవతరించిన తరువాత తుది నిర్ణయం తీసుకోబడును అని సమాధానమిచ్చారు. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి భరోస కల్పించారు. తరువాత ఎక్కువ రోజులు గడవక ముందే హుజూర్ (స)పై వారసత్వపు హక్కులను గూర్చి ఆదేశాలు అనగా పవిత్ర ఖుర్ఆన్‌లోని నిసా అధ్యాయపు సూక్తులు అవతరించాయి. అప్పుడు హుజూర్ (స) సఅద్ రజి సోదరులను పిలిపించి, సఅద్ ఆస్తిలో నుండి 1/3 వ భాగం వారి కుమార్తెలకు, 1/8 వ భాగం వారి భార్యకు పంచిఇవ్వమని, మిగిలినది పంచుకొమ్మని ఆదేశించారు. అలా ఆనాటి నుండి వారసత్వ విషయంలో అవతరించిన నూతన ఆదేశాలు మొదటి సారిగా అమలు చేయబడ్డాయి. దాని ఫలితముగా భార్య పిల్లలున్నందున భర్త ఆస్తిలో నుండి 1/8 వంతు భాగంను, పిల్లలు లేని పక్షంలో 1/4వంతు భాగమును, కుమార్తెలు తన తండ్రి ఆస్తిలో నుండి తన సోదరుని భాగంలో నుండి సగ భాగానికి సమానముగా, ఒకవేళ సోదరుడు లేనిచో ఆస్తిలో నుండి వివిధ పరిణామాలలో 2/3 వంతు లేదా, 1/3 వంతు భాగంను, సగ భాగం ఆస్తిని పొందు హక్కులు లభించాయి. అదే విధముగా తల్లి తన కుమారుడి ఆస్తిలో ఒకవేళ ఆ కుమారుడికి సంతానమున్నచో 1/6 వంతు కుమారులు లేనిచో 1/3 వంతు భాగంను పొందగలదు. అదే విధముగా ఇతర వారసుల హక్కులను కూడ నిర్ణయించడం జరిగింది. అలా మహిళ నుండి తీసుకోబడిన స్వాభావిక హక్కును మరల మహిళలకు తిరిగి అందించడం జరిగింది.

ఆ తరువాత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజి ఒక అనుబంధమును వ్రాసారు: అందులో వారు ఈ విధముగా పేర్కొన్నారు: ఈ సందర్భములో నేను ఇక్కడ అనుబంధమును వ్రాయడం అనవసరం కాదు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల అత్యున్నత ప్రాధాన్యత ఏమిటనగా, హుజూర్ (స) మహిళల చట్టబద్ధమైన, ప్రాథమికమైన హక్కులన్నింటిని కాపాడారు. వాస్తవమేమనగా, ప్రపంచ చరిత్రను చూసినచో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు గాని లేక హుజూర్ (స) తరువాత గాని హుజూర్ (స) వలే మహిళల హక్కులను ఇంతగా కాపాడిన వారు ఎవరు కూడ కనిపించలేదు. ఈ క్రమంలోనే ఆస్తి పంపకాలలో, వివాహ సంబంధాలలో, భార్య భర్తల వైవాహిక జీవితంలో, విడాకుల విషయంలో, తమ స్వీయ ఆస్తులను ఏర్పర్చుకొను విషయంలో, తమ స్వీయ ఆస్తులను అనుభవించు విషయంలో, విద్యాభ్యాసంలో, పిల్లలను కనడం, వారి పెంపక విషయంలో, జాతిపరమైన, మత పరమైన అంశాలలో భాగస్వామ్యం కావడం వంటివి. వ్యక్తి గత స్వాతంత్ర విషయంలో, ధార్మిక హక్కులు, బాధ్యతల విషయంలో, ఒక విధముగా చెప్పదలచినచో ధార్మిక మరియు ప్రాంచిక విషయాలలో మహిళలు అడుగు పెట్టుటకు అనువైన అన్ని రంగాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు హక్కులు కల్పించడమే కాకుండా ఆయా హక్కులను కాపాడడం ఒక పవిత్ర న్యాసముగా, బాధ్యతగా పేర్కొనడం జరిగింది. ఈ కారణం చేతనే అరబ్ మహిళలు హుజూర్ (స) అవతరణను తమ మోక్షమునకు మార్గముగా భావించారు. మరల వారిట్లు వ్రాసారు:

ఒకవేళ నేను ఈ అంశంలో ఇంకా విశ్లేషణాత్మకముగా ముందుకు వెళ్ళదలచినచో నేను నా మార్గము నుండి త్రప్పుకోవలసి వస్తుంది. అనగా ఇక్కడ ప్రస్తావించబడుచున్న అసలు అంశమును వీడి ప్రస్తావించ వలసి ఉంటుంది. అలా కానిచో నేను ప్రస్తావించేవాడిని. ఎందుకనగా ఇక్కడ మహిళల హక్కులకు చెందిన అంశం ప్రస్తావించబడడం లేదు. కావున ఇక్కడ వివరణాత్మకముగా మహిళల హక్కులను గూర్చి ప్రస్తావించడం లేదు. లేనిచో మహిళల విషయంలో హుజూర్(స) తెచ్చిన బోధనలు నిశ్చయముగా ఉన్నత స్థాయికి చెందినదే అని, ఆ స్థాయి వరకు ప్రపంచములోని ఏ ధర్మము, ఏ మతము చేరుకోలేదని నిరూపించేవాడిని. నిశ్చయముగా వారి ఈ ప్రియమైన వాక్యము ఒక గొప్ప సత్యతకు నిదర్శనమని చెప్పవచ్చును.

ప్రపంచ వస్తువులలో నా స్వభావమునకు అనువైన వస్తువులు, అభిమానం ఉన్నచో అవి మహిళలు మరియు సువాసనలు. కాని నా కన్నుల చల్లదనం మాత్రం నమాజ్ అనగా దైవారాధనలోనే కల్పించబడింది అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. నేటి ప్రపంచం మహిళల హక్కులను గూర్చి మాట్లాడుతుంది. కేవలం కొన్ని అంశాలను లేవనెత్తి వాటిపై ఆరోపణలు చేస్తుంటారు. వాస్తవానికి ఆయా ఆంశాలకు స్వతంత్రానికి ఎలాంటి సంబంధము లేదు. పైగా ఇస్లాం ఏ ఏ ఆంశాలపై నిబంధనలు విధించినదో ఆయా నిబంధనలు కూడ మహిళల గౌరవాన్ని పెంపొందించడానికి, గృహాలలో శాంతి నెలకొల్పడానికి, రాబోవు తరాల వారి క్రమశిక్షణ కొరకై విధించడం జరిగింది. ఇస్లాంపై ఆరోపణలు చేయువారలారా! వాస్తవానికి మహిళలకు స్వతంత్రాన్ని కల్పించడం, వారి హక్కులను వారికి అందించడం వంటివి ఇస్లాం బోధనలే చేశాయి. ప్రపంచం ఈ సత్యాన్ని గ్రహించి, మలినము నుండి, విపత్తుల నుండి రక్షింపబడునట్లు అల్లాహ్ చూడుగాకా!, మన మహిళలు కూడ ఈ సత్యాన్ని అర్థం చేసుకొనుగాకా!, కొన్ని సందర్భాలలో స్వతంత్రము కోసం ప్రపంచంను అనుసరిస్తుంటారు. ఇస్లాం మహిళలకు కల్పించినటు వంటి స్థానమును అర్థం చేసుకొనుగాకా!, ఎందుకనగా ఆ హక్కులను మరే ఇతర ధర్మముగాని, లేదా పేరుగాంచిన మహిళ మండలీలు గాని కల్పించలేదు. ఎలాంటి విప్లవ సంఘాలు కూడ కల్పించలేదు. ఇస్లాం బోధనల అనుసారం అల్లాహ్ తాలా పురుషులకు మహిళ హక్కులను చెల్లించు భాగ్యమును ప్రసాదించుగాకా!, తద్వారా ఈ సమాజం శాంతియుతముగా మారునుగాకా!.

దీని తరువాత నేను ఇప్పుడు సంక్షిప్తముగా నేడు నెలకొన్న పరిస్థితుల వలన దుఆల వైపు శ్రద్ధ కల్పించెదను. అల్లాహ్ తాలా కరోనా వైరస్ మరియు విపత్తుల నుండి ఈ ప్రపంచాన్ని కాపాడుతూ, మానవుల జీవితం ఏకేశ్వరుడి వైపు మ్రొగ్గుచూపుటలో, ఇతరుల హక్కులను చెల్లించుటలో ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకొను జ్ఞానాన్ని తెలివిని మానవులకు ప్రసాదించుగాకా!. ప్రపంచం నుండి విపత్తులను అలర్లును దూరం చేయడంలోనే ప్రపంచ శాంతి గలదు. ఇందుకు త్యాగాలు చేయాలి. ప్రభుత్వాలకు కూడ అల్లా హ్ తాలా జ్ఞానాన్ని ప్రసాదించును గాకా!. న్యాయబద్ధమైన వ్యవస్థను వారు నడిపించుదురు కాగా!, అమెరికాలో కూడ నేడు ఆశాంతి, అన్యాయము నెలకొని ఉన్నాయి. ప్రత్యేకించి ప్రతి అహ్మదీయుడు వాటి దుష్పరిణామాల నుండి కాపాడుబడు గాకా!. అక్కడి ప్రజలు కూడ న్యాయబద్ధమైన కోరికలను, హక్కులను కోరుకొను భాగ్యమును కల్పించుగాకా!. ఒకవేళ ఆఫ్రికన్ అమెరికన్‌లు విధ్వంసం సృష్టించి, గృహాలను తగలబెట్టినచో వారికే నష్టము వాటిల్లును. ఎందుకనగా వారి ఈ చర్యపై అనేక మంది ఆఫ్రికన్ నాయకులు కూడ వారికి నచ్చజెప్పడం జరుగుతుంది. మీ గృహాలను మీరే తగల బెట్టుకోకండి. మీ గృహాలను మీరే నాశనం చేసుకోకండి. హాఁ మీ హక్కులను మీరు తీసుకోండి, న్యాయబద్ధముగా తీసుకోండి, ప్రభుత్వం అనుమతించిన మేరకు హక్కుల కోసం పోరాడండి. కాని మీ ఆస్తులు నాశనం చేసుకోవడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. పైగ నష్టము వాటిల్లును. నేడు ఏర్పడుచున్న ఈ విద్వేషాలు, వాటి దుష్ప్రభావాలు బల ప్రయోగంతో దూరము కావు. పైగా అధికారంతో అన్ని సమస్యలు ఎన్నడు పరిష్కారం కావు. న్యాయబద్ధముగా ప్రజల హక్కులను నెరవేర్చినప్పుడే ప్రభుత్వాలు కొనసాగుతాయి. దేశంలో కూడ శాంతి భద్రతలు కూడ నెలకొంటాయి. లేనిచో సాధ్యం కాదు. ప్రజలు ఆందోళనకు గురైనప్పుడు ఎంత శక్తివంతమైన ప్రభుత్వాలు ఉన్నప్పటికి ఆ ఆందోళనల ముందు వారి ప్రభుత్వాలు నిలబడలేవు. ప్రపంచములో నెలకొన్న అల్లజడు లన్నింటిని అల్లాహ్ తాలా దూరం చేయుగాకా!. ప్రభుత్వాలు ప్రజల న్యాయబద్ధమైన హక్కులను చెల్లించుగాకా!, ప్రజలు కూడ న్యాయబద్ధముగానే తమ హక్కులను ప్రభుత్వాలనుండి ఆశించువారు అవుదురు గాకా!.

అదే విధముగా పాకిస్తాన్ ప్రభుత్వం కూడ ఆలోచించాలి. కేవలం ముల్లాల భయంతో అహ్మదీయులపై నేడు జరుగుతున్న దౌర్జన్యాలను, కఠినత్వాలను ఆపివేయాలి. న్యాయబద్ధముగా పరిపాలన కొనసాగించాలి. గత చరిత్ర నుండి గుణపాఠంను నేర్చుకోవాలి. అహ్మదియ్య అంశంను తీసుకొని, లేదా అహ్మదియ్యత్‌ను ఆధారము చేసుకొని లేదా వారిపై దౌర్జన్యము చేసినప్పటికి గతంలో ప్రభుత్వాలు స్థిరముగా కొనసాగలేదు. ఇక ముందుకూడ ఏ ప్రభుత్వం కొనసాగదు. అందుకే ఈ అంశంను ఆధారము చేసుకొని ఎక్కువ కాలం పరిపాలన చేయాలనుకోవడం కూడ అవివేకమే. హాఁ ఆ దౌర్జన్యాల వలన ప్రపంచములో అహ్మదియ్యత్ గతంలో కన్న ఎక్కువ అభివృద్ధిని సాధించినది. ఇకపై కూడ అభివృద్ధి జరుగుతుంది. ఇన్షాఅల్లాహ్!. ఇది దైవ కార్యము. దీనిని ఎవరు కూడ అడ్డుకోలేరు. మొత్తానికి అల్లాహ్ తాలా అన్ని చోట్ల దౌర్జన్యాలను, అలజడులను, అశాంతిని దూరం చేయాలని మనం దుఆ చేస్తున్నాము. నేడు వ్యాప్తిస్తున్న వైరస్ నుండి జబ్బు నుండి కూడ మానవుడు గుణపాఠమును నేర్చుకొని తమ స్థితిగతులలో మార్పులను చేసుకోవాలి. అహ్మదీయులమైన మనం గతంలో కన్న ఎక్కువగా దేవుని ప్రార్థనల హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. తద్వారా మనం అధికముగా అల్లాహ్ తాలా ప్రేమను పొందువారలము కాగలము. ఆపై మన కన్నుల ముందే అభివృద్ధి చెందడంను కూడ మనం చూడవచ్చును. (ఇన్షా అల్లాహ్).


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**


## ప్రపంచ శాంతి – ఇస్లాం

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసము రూపంలో

నేటి ఈ ఆధునిక కాలములో సమాజ, ధార్మిక, సైన్స్, టెక్నాలజీ, ప్రయాణము, నివాసము మొ॥ ప్రతి రంగములో మానవునికి అందుబాటులో నున్న వసతులు ఇంతకు ముందెన్నడు లేకెండెను. ఈ యంత్ర యుగములో మానవుడు కూడ యంత్రములోని ఒక భాగమైపోయినాడు. ఇన్ని వసతులున్నను మానవుడు శాంతి, సంధి, సుఖమును పొందలేక పోయెను. మానవత్వ నినాదమును అందరు నినందించినా ఈ కోరిక వెనుక స్వలాభము, స్వార్థపు నీడ సదా అధికంగానే ప్రభావితమైయుండును. (ఉర్దు మహా కవి) ఘాలిబ్ ఎంత సత్యము పలికెను.

అనగా ప్రతి కార్యము సులభమగుట కష్టమైనట్లే మానవుడు దానవుడగుట కూడ కష్టమే.

ఇటువంటి కలత, వ్యాకులత కాలములో ఇతర జాతుల విషయమెందుకు, స్వయాన ముస్లిం దేశములు పరస్పరం రక్తపాతమునకు పాల్పడుచున్నాయి. అహ్మదియ్యా సంస్థ 5వ ఖలీఫా మన ప్రియతమ నాయకుడు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గత పది సం॥ల నుండి శాంతి స్థాపనకు ప్రపంచములోని ప్రతి దేశము, దాని అధిపతికి సూచనలిచ్చుచున్నారు. వారి ఈ ప్రయత్నములు తుదకు సఫలమగునని మా నమ్మకము. ఎందుకనగా వారీ ఖిలాఫత్ కాలము ఎంతో విప్లవాత్మకమైనది. ఇన్ని మఅక యా మస్రూర్ అనగా ఓ సంతోష హరుడా! నేను నీ వెంట యున్నాను. అను దేవుని శుభవార్త వారికి అందగా యున్నది. వారిట్లనిరి.

> "నేడు ప్రపంచములో శాంతి స్థాపన ఒక పెద్ద సమస్యగా మారినది. ప్రతి వైపు భయము, అశాంతి కలదు. మానవ జాతి వినాశనానికి గల ఆయుధములు సాధారణమై పోయినవి. ఒక వ్యక్తి మరో వ్యక్తికి శత్రువుడైపోయెను. ధనిక జాతులు బలహీన జాతులపై దౌర్జన్యమునకు దిగుచున్నవి. ఉగ్రవాదమును అంతమొందించు పేరున ఉగ్రవాదమునకు పాల్పడుచున్నారు. మీడియా కూడ భయ కంపిత వాతావరణము సృష్టించుటలో తక్కేవేమి లేదు. ఈ పరిస్థితుల నుండి బయట పడుటకు ఒక్కటే మార్గము గలదు. ముస్లిములు తమ కార్యముల ద్వారా ఇస్లాంను అపనిందకు గురి చేయుటను మానుకోవలెను. ఇస్లాం నిజమైన బోధనను వారు ఆచరించవలెను, పరస్పరము ఏకము కావలెను. ఇస్లాం పతాక నీడన చేరుటలో ఇతర జాతులకు కూడ మేలు కలదు. ఎందుకనగా ప్రపంచ శాంతి ఇస్లాంతోనే ముడిపడియున్నది. ..... వాస్తవానికి శాంతికి మరో పేరు ఇస్లాం. అది శాంతి, ఆప్యాయత, మతసామరస్యమును బోధించును. మత స్థాపికులను, ఆరాధనాలయాలను గౌరవించెవలెను, ఇతరుల ధార్మిక భావాలను గౌరవించెవలెనని అది మనకు నేర్పును. అది నీతి, నిజాయితి, పరస్పరము సంధి, ప్రేమానురాగ వాతావరణమును నెలకొల్పుటకు, ఒకరు మరొకరి హక్కులను రక్షించుటను బోధించును. అది ప్రతి మోసము, అశాంతి, కోపము, ద్వేషమును రద్దు చేయును. ఉగ్రవాదము, భయముతో కూడిన ఎటువంటి వాతావరణమును సృష్టించకూడదని సూచించును."(వార పత్రిక బదర్ ఖాదియాన్ –ప్రత్యేక సందేశము డిశంబర్ 2013)

రక రకాల వ్యక్తుల కొరకు ఒక నిర్ణీత పద్ధతిలో శాంతి లభించనంత వరకు శాంతిని కోరుకున్నను ప్రజలకు స్వచ్ఛమైన శాంతి అందుబాటులోకి రాదు. ఎందుకనగా ప్రపంచ మానవులలో వేలాది భేదములు గలవు. వారి లాభములు వేరు, భావములు వేరు, కోరికలు వేరు, అవసరాలు విభిన్నముగా నున్నవి. మొత్తం ప్రపంచము దేవుడు స్థాపించిన, అతని

ఇష్టమైన ధర్మము శాంతిని ప్రసాదించు "ఇస్లాం" ను ఆచరించినప్పుడు ఈ వైరుధ్య విషయములున్నను శాంతి ఏర్పడును. అంతర్జాతీయ స్థాయిలో శాంతి, సంధి, పరస్పరం ప్రేమానురాగము, మానవ జాతి విలువల స్థాపన, మానవుల హక్కుల గౌరవమునకు ఇస్లాం బోధన అన్ని విధాలా సంపూర్ణమైనది, లాభదాయకమైనది, సాటిలేనిది, శాంతికి నమ్మకముగా గలదు. దేవుని పట్ల ఇస్లాం సూచించిన భావన 'అస్సలాం' అనగా శాంతినిచ్చునది. అతని పేరు శాంతి. శాంతిని అలవర్చుకోనిదే ఎవడు దేవుని దృష్టిలో ప్రియుడు కాలేడు. అందుకే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "తన హస్తము, నాలుకతో ఇతర ముస్లి (శాంతిని ఆశించు పౌరుడు) సురక్షితముగా లేనిదే అతడు ముస్లిం కాజాలడు". (బుఖారి – కితాబుల్ ఈమాన్) మరల ఇట్లనిరి. "ఎవనితో ఇతర మానవులందరు శాంతియుతంగా యుందురో అతడే విశ్వాసి". (ముస్నద్ అహ్మద్ సంపుటి 2 పుట 215 ముద్రణ బేరూత్)

ఒక మతమునకు కేంద్ర బిందువు దైవ ఉనికి అని ఆలోచించవలెనని మానవులందరికి, సర్వ ధర్మ అనుచరులకు ఇస్లాం పిలుపునిచ్చెను. ఒకడు అతన్ని పరమేశ్వరుడు, ప్రభువు అనగా మరొకడు దేవుడు, +ాణ అనును. మరొకడు వాహెగురు అని పిలుచును. నామములు వేరైనంత మాత్రాన దైవ ఉనికి వేరు వేరు కాదు. మంచి నామములన్ని అతనివే. కనుక ఏ పేరుతోనైనా పిలువవచ్చును. అందరి పాలకుడు ఒక్కడే. అల్లాహ్ సకల లోకాల సంరక్షకుడు, ప్రపంచమంతటిని సంరక్షించునని ఇస్లాం తెలిపెను. అతడు ముస్లిములకే కాదు సర్వ జాతులకు పోషకుడు. దేవుని లక్షణములు, మానవులతో అతని వ్యవహారమును గమనించినచో దేవుడు హిందువులను పోషించినట్లే క్రైస్తవులను, ముస్లిములను, ఇతర జాతులన్నిటిని పోషించుచున్నాడని స్పష్టమగును. ప్రకృతి చట్టము అందరికి ఒకేలా యున్నది. అతని వ్యవహారములో ఎలాంటి భేదము లేదు. తనను దూషించువాడిని కూడ దేవుడు పోషించును. అతని ఉనికిని నిరాకరించే వాడికి కూడ అతడు శుభములు అందించును. తనను నమ్మే వారితో నమ్మని వారితో దేవుడు ఒకేలా వ్యవహరించినట్లే మనము కూడ అమలు వ్యవహిరంచవలెను. ఏ మతమునకు సంబంధించినను ప్రతి మానవున్ని మానవునిగా, దైవ సృష్టిగా భావించుచు అతనితో ఆప్యాయత, సానుభూతితో వ్యవహరించవలెను. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. (బేఖహీ ఫీ షుబిల్ ఈమాన్)

అనగా ప్రాణులందరు దేవుని కుటుంబమే. అతని ప్రాణులలోని ఎవడు అతని కుటుంబముతో మంచిగా వ్యవహరించునో అతడే అతిప్రియుడు. అందుకే అహ్మదియ్యా సంఘపు నినాదమిట్లు గలదు.

" అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు"

అహ్మదియ్యా సంఘ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం తమ పుస్తకము 'సిరాజె మునీర్'లోని 28వ పుటలో ఇట్లనిరి.

> "మానవులందరికి సహాయము చేయుమనునది మా సిద్ధాంతము. ఒక పొరుగువాడైన హిందువు గృహమును ఆహుతగుచు చూచి అగ్నిని చల్లార్చుటలో అతనికి సహాయము చేయుటకు లేవని వ్యక్తి నా వాడు కాడని నేను నిజముగాచెప్పుచున్నాను. ఒక క్రైస్తవున్ని మరొకడు హతమార్చుచుండగా నా అనుచరులలో ఎవడైనా చూసి అతన్ని విడిపించుటకు సహకరించనిచో అతను నావాడు కాడని నేను చెప్పునదే సబబే. ...... నాకు ఏ జాతితో శత్రుత్వము లేదని నేను నిజముగా చెప్పుచున్నాను. కాని సాధ్యమైనంత వరకు వారి విశ్వాసముల సవరణను ఆశింతును. ఎవడైనా దూషించినచో మేము ఏదేని న్యాయస్థానములో కాక దైవాస్థానములో ఫిర్యాదు చేయుదుము. వాస్తవానికి మానవ జాతి సహాయము మా హక్కు".

మనము పరస్పరము ఒకరు మరొకరి మత స్థాపకులు, గురువులను, గౌరవించనంత వరకు అసూయ దూరమై, ఈ సానుభూతి ఉత్తేజము, భావము ఏర్పడదు. దేవుడు తమ తమ కాలములో ప్రపంచ మార్గదర్శనము, సంస్కరణ నిమిత్తం పంపిన ప్రవక్తలందరు నిజమైన దైవ సంస్కర్తలు, మత గురువులని మన విశ్వాసము కానంత వరకు హృదయములలో స్వచ్ఛత, ప్రేమ, అనురాగము ఏర్పడదు. ఒకరి మత స్థాపికున్ని, గురువును మరొకడు అసత్యుడు, మోసగాడని నమ్మినప్పుడు ఆ మతస్తులను ఎలా సచ్ఛీలురని నమ్మును. ఇక్కడి నుండే ద్వేషము, ఈర్ష్య, కోపపు విత్తనము పెరుగుచు అసూయ, శత్రుత్వపు పెద్ద వృక్షమగును. దానిని బాహ్యముగా కోసివేసినను దాని వేర్లు పాతాలము వరకుండును. ఈ అసూయను వేర్లతో సహా పెకిలి వేయుటకు ప్రతి జాతి గురువులను గౌరవించవలెనను గొప్ప నియమమును ఇస్లాం సూచించెను. ఎందుకనగా وَلِكُلِّ قَوْمٍ هَادٍ (అర్రాద్:8) అనగా ప్రతి జాతి వైపు దైవదూత, మార్గదర్శకుడు వచ్చెను. మరల ఇట్లనెను. وَإِنْ مِّنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيهَا نَذِيرٌ (అల్‌ఫాతిర్:25) అనగా ప్రపంచములోని ప్రతి జాతిలో దేవుని ఋషులు, అవతారులు, సందేశహరులు వచ్చియున్నారు. ఈ స్వర్ణమయ సిద్ధాంత ఫలితమేమనగా ఇస్లాం నిజమైన అనుచరుడు ప్రపంచములోని ప్రతి జాతి గురువును, అవతారున్ని గౌరవించుట తన విశ్వాసములోని ఒక భాగముగా భావించును. ఇందుకే అహ్మదీ ముస్లిములమైన మనము హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం అయినను మహాత్మ బుద్ధుడైనను, శ్రీ రామచంద్రుడైనను, శ్రీ కృష్ణుడైనను లేదా హజ్రత్ బాబా గురు నానక్ రహ్మాతుల్లాహ్ అయినను అందరిని దైవ పురుషులని సహృదయముతో విశ్వసింతుము. ఒకరిని సంతోషపెట్టుటకు లేదా సన్నిహితము కొరకు కాదు. ఈ నియమమును మేము విశ్వాసలములో భాగముగా భావింతుము. నేటి కాలములో జాతులన్ని ఈ స్వర్ణమయ నియమమును ఆచరించినచో పీడనము, అశాంతి వాతావరణములో తక్షణమే మానవ జాతికి శాంతి, మోక్ష మార్గ దినము గా నిశ్చయముగా గొప్ప విప్లవము ఏర్పడును.

ధార్మికముగా శాంతికి సంబంధించిన మరో ముఖ్య విషయము ఇస్లాం ఇట్లు తెలుపును. ధార్మికులలో గల సంయుక్త విషయములను పరస్పర సంతోష సంబంధములను ఏర్పరచుకొనుటకు పునాదిగా చేసుకొనవలెను.

అనగా "నీవిట్లనుము. ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మీకును మాకును సమానముగా వర్తింపు కట్టుబాటు చేసి కొందుము రమ్ము. మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము."


## హజత్ర్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

సంపూర్ణ దైవ ఏకత్వమే శాంతికి పునాది. సోదరభావము, సమానతలు దైవ ఏకత్వముతో ఏర్పడును. ఒక్క తండ్రి కుమారులలో విభేదమున్నను సత్య వంశమను విషయములో జగడమాడరు. ఈ నియమము ప్రకారమే ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నజ్రాన్ ప్రాంత క్రైస్తవులను అతిథులుగా తమ పవిత్ర మస్జిద్, మస్జిద్ నబ్వీలో బస చేయించిరి. ప్రార్థన సమయము సమీపించినప్పుడు ఈ మస్జిద్ ఏకదైవారాధన కొరకు నిర్మించబడినది, కనుక మీ పద్ధతి ప్రకారము మీరు ప్రార్థన చేసుకోవచ్చునని వారు అనుమతించిరి. ఈ నియమము ప్రకారమే ప్రపంచములో మేమెక్కడ మస్జిద్ నిర్మించినా మస్జిద్ దైవ గృహము, ఏక దైవారాధన చేయు ప్రతి ఒక్కరి కొరకు దీని తలుపులు తెరిచియున్నవని మేము ప్రకటింతుము. ఈ అభిప్రాయము మేరకే ఇతర ధర్మములలో శాంతి స్థాపనకు బోధనలు గలవు. ఆయా విషయములలో ఎప్పుడు పిలిచినా అహ్మదియ్యా సంఘము వారితో సహకరించుటకు సిద్ధముగా నున్నది.

మన ప్రస్తుత ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా శాంతి స్థాపన గురించి పోప్ బెనీ డిక్ట్‌కు వ్రాసిన ఉత్తరములో ఇదే విషయమును తెలిపిరి. "అహ్మదియ్యా ముస్లిం సంఘము కేవలం నిజమైన ఇస్లాం బోధనను ఆచరించును. దైవ సంతృప్తి కొరకు మాత్రమే పని చేయును. ఏదేని చర్చి లేదా ప్రార్థనా మందిరమును రక్షించవలసి వచ్చినచో వారు మమ్ములను తమ వెంట పొందెదరు".

(బదర్ ఖియామె అమన్ సంచిక పుట 46)

యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా తమ ప్రత్యేక ప్రసంగములో ఇట్లనిరి. "మరో ముఖ్యమైన నియమమును ఇస్లాం బోధించును. ఎవడు కూడ ఏ రీతిలోనైనను గర్వము, అహంభావ భావములను వ్యక్తము కానివ్వకూడదు". సర్వ జాతులు, వంశములు సమానమే, ఎటువంటి తేడాలు లేకుండా అసూయను వీడి సమాన హక్కులు స్థాపించవలెను. ఇంకా స్పష్టముగా ఈ ప్రకటన చేసెను.

అనగా మానవులలో కనిపించుచున్న వివిధ జాతులు, వంశములు మీలో పరస్పరము గుర్తు పట్టుటకే విభజించనైనది. నిస్సందేహముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరి కంటే ఎక్కువ నిష్ఠాపరుడే అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు. ఇస్లాం స్థాపకులు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"ఓ ప్రజలారా! మీ పోషకుడు ఒక్కడే, మీ తండ్రి కూడ ఒక్కడే యుండెనని గుర్తుంచుకొనుము. అరబ్బులకు అరబ్బేతరులపై, అరబ్బేతరులకు అరబ్బులపై ఎలాంటి ప్రాధాన్యత లేదని మరల గుర్తుంచుకొనుము. తెల్లవారికి నల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అటులనే నల్లవారికి తెల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. కాని ప్రతి ఒక్కరు తన స్వంత విశిష్టత కలిగి ఇతరులకంటే ముందుకు వెల్లవచ్చును". (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్)

వివిధ వర్గములు, జాతుల మధ్య సంధికి, శాంతి స్థాపనకు ఇది ప్రధాన, స్వర్ణమయ నియమము. దీనికి విరుద్ధముగా నేడు శక్తివంతమైన, బలహీన జాతులు పర్స్పరము విడిపోయి యున్నవి. ఉదా॥ ఐక్య రాజ్య సమితిలో కొన్ని దేశముల మధ్య విభేదము సృష్టించనైనది. సెక్యూరిటి కౌన్సిల్‌లో కొన్ని దేశములు శాశ్వత సభ్యత్వము కలిగి యుండగా కొన్ని తాత్కాలిక సభ్యత్వము కలిగి యున్నవి. ఈ విభజన అంతర్గతంగా వ్యాకులత, ఆలోచనా కలతకు కారణమైనది. ఈ విభజనను కొన్ని దేశములు నిరసించుచున్నట్లు మనము తరచు వింటూనే వుంటాము.

యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఈ విషయమును స్పష్టము చేసిరి. ఆధునిక యుగంలో మనమందరము ఒకరు మరొకరిపై ఆధారపడియున్నాము. తుదకు నేడి ప్రపంచశక్తిగా ఎదిగిన యూరప్, అమెరికా కూడ ఏ రకంగాను ఇతరులతో విడిపోయి జీవించలేవు. ఆఫ్రికా దేశములు కూడ ఏ విధంగాను ఇతరులతో విడిపోయి మనుగడ సాగించలేవు. ప్రగతి సాధించలేవు. ఇదే పరిస్థితి ఆసియా లేదా ప్రపంచములోని ప్రతి ప్రాంతమునకు చెందిన దేశములది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆఫ్రికా, యూరప్, ఆసియా లేదా ఇతర ప్రాంతమునకు చెందిన వారైనను అల్లాహ్ వారందరికి గొప్ప మేధా శక్తులు ప్రసాదించెను. మానవ జాతి సంక్షేమము కొరకు మానవులందరు తమ దైవ ప్రసాదిత శక్తులను ఉపయోగించినచో ప్రపంచము శాంతియుత స్వర్గమగును. కాని అభివృద్ధి చెందిన దేశములు తక్కువ అభివృద్ధి చెందుచున్న దేశములు లేదా వెనుకబడిన దేశములను అణగదొక్కినచో, ఆయా దేశముల మేధాశక్తులకు అభివృద్ధి చెందు అవకాశములు అందించనిచో నిస్సందేహముగా వ్యాకులత ఏర్పడును. ఈ వ్యాకులత ప్రపంచ శాంతి, రక్షణపై విజయం సాధించును.

ప్రపంచ శాంతికి మూలమైన న్యాయము, సమానతను నియమములకతీతంగా ఇస్లాం మనకు బోధించును. ఎందుకనగా ద్వేషము, శత్రుత్వములో హద్దులు దాటిన వారితో కూడ న్యాయము, నిజాయితి తో వ్యవహరించుట అనివార్యము. ఇట్లనెను.

అనగా ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము.

కనుక న్యాయమును స్థాపించుటకు ఇస్లాం మనకు నిర్ణయాత్మక మార్గదర్శనము చేసెను. ఎవరైనా మిమ్ములను సత్కార్యము వైపు పిలిచినచో మీరు స్వీకరిచుమని మనకు బోధించెను. ఎవరైనా మిమ్ములను దుష్ట, అసమంజస కార్యము వైపు పిలిచినచో స్వీకరించకుము. ఇస్లాం న్యాయమునకు ఏ ప్రమాణము గలదను ప్రశ్న ఇచట ఉత్పన్నమగును. ఈ విషయము గురించి అల్లాహ్ ఇట్లు నుడివెను.

అనగా ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటించుము. అల్లాహ్‌కు సాక్షులుగా నుండుము. ఎవ్వరినుద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారైనను, లేనివారైనను. వారిరువురి హితోషి అల్లాహ్.

ఈ నియమము ప్రకారము బలమైన దేశములు తమ హక్కుల రక్షణ ప్రయత్నములో నిరుపేద, బలహీన దేశముల హక్కులను కాలరాయకూడదు. బీద దేశములతో అన్యాయముగా కూడ ప్రవర్తించకూడదు. ధనిక, బలమైన దేశములకు నష్టము కల్గించు అవకాశములను అన్వేషించుటకు బీద దేశములు కూడ ప్రయత్నించకూడదు. ఇరు పక్షములు న్యాయముతో వ్యవహరించవలెను.

నీతి, నిజాయితి, న్యాయముతో కూడిన ఈ బోధన బోధన వరకే పరిమితము కాదు ఇస్లాం స్థాపకులు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిరి. ఒకసారి మదీనాలో ఒక ముస్లిం, యూదుని మధ్య హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఎవరు గొప్ప అను విషయములో వివాదము తలెత్తెను. అప్పుడు వారిట్లు ఉపదేశించిరి. ఇటువంటి విషయములలో జగడమాడకుము. జాతీయతలో విభేదము సృష్టించుటకు నాకు మూసా అలైహిస్సలాంపై ఆధిక్యతనివ్వకుము. (బుఖారి కితాబుత్తఫ్సీర్ – సూరతుల్ ఆరాఫ్) ఇటులనే మరోసారి ఒక యూదుని భౌతికకాయమును తీసుకపోవుచుండెను. వారు ఆ శవమును చూసి గౌరవార్థం నిలబడిరి. దుఃఖ చిహ్నములు వారి పవిత్ర ముఖములో కనిపించుచుండెను. హుజూర్! ఇది ఒక యూదుని శవమని అనుచరులలోని ఒకడు ఆశ్చర్యముతో వేడుకొనెను. వారిట్లనిరి. అవును అతడు కూడ మానవుడే. అతనికి కూడ ప్రాణముండెను. ప్రాణము పోయేటప్పుడు తీవ్ర బాధ కలుగును.

మరోసారి ఖురైష్ వంశపు గౌ॥ స్త్రీ ఫాతిమా మఖ్జూమి దొంగతనం ఆరోపణలో బంధించి ప్రవేశపెట్టెను. గొప్ప వంశమునకు చెందినందున ఆమె చేతులు కోసివేయకుండా మాధ్యస్థము వహించుటకు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్హును హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనుచరులు పంపిరి. అల్లాహ్ హద్దులలో నీవు మాధ్యస్థము వహించుటకు వచ్చితివా అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అయిష్టతను హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) తో వ్యక్తపరచిరి. అనంతరం అందరి ముందు ప్రసంగించుచు ఇట్లనిరి.

"ఓ ప్రజలారా! ఒక మంచి వ్యక్తి, ధనికుడు
దొంగతనము చేసినప్పుడు క్షమించి, బీదవాడు
దొంగతనము చేసినప్పుడు శిక్షించినందున మీ కంటే

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖਾਦੀਯਾਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 09 JUL 2020 Issue No. 28.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

పూర్వపు జాతులు నాశనమైనవి. దైవ ప్రమాణముగా!
(మీరు ఈ ఫాతిమా మఖ్జూమి గురించి మాట్లాడుచున్నారు)
ముహమ్మద్ (సల్లం) కూతురు ఫాతిమా దొంగతనము
చేసినా నేను ఆమె చేతులు కోసివేయించేవాడిని".
(బుఖారి కితాబుల్ హుదూద్ బాబ్ కరాహియతు........)

అద్భుతం! మహా అద్భుతం!! ఎంతటి గొప్ప, ఉన్నత పదములలో వారు ఇస్లాం న్యాయమును సాటిలేని విధముగా స్థాపించిరి. ఈ గొప్ప స్వర్ణమయ సిద్ధాంతమును దేశములన్నియు అవలంభించినచో ప్రస్తుత వ్యాకులత, కలతతో కూడిన పరిస్థితులు మారవచ్చును.

ప్రపంచ జాతుల మధ్య శాంతి స్థాపనకు ఇస్లాం మరో స్వర్ణమయ సిద్ధాంతమును ఇట్లు ప్రవేశపెట్టెను.

అనగా మేము వారిలోని కొన్ని వర్గములకు ప్రసాదించిన తాత్కాలిక సామాగ్రిని ఆశ్చర్యముతో కళ్ళు విప్పి చూడకుము. వాటి కొరకు దుఃఖించకుము. వాస్తవానికి ఏ జాతి కూడ ఇతర జాతుల ధనము, వసతులను నిరాశ, అత్యాశతో చూడకూడదు. ఏ దేశము కూడ సహాయము మాటున ఇతర దేశ వనరులను అన్యాయముగా ఆక్రమించకూడదు. యంత్ర లేదా ఇతర సహాయము పేరున ధనిక దేశముల ప్రకృతి వనరులు, సంపదను ఆక్రమించుటకు పేద దేశములు ప్రయత్నించకూడదు. పేద, నిరక్షరాస్య జాతులు, ప్రభుత్వములు తమ ప్రకృతి వనరులను ఏ విధముగా వనియోగించవలెనో నేర్చుకోవలెను. ప్రగతి చెందుచున్న దేశములకు సదా జాతులు, ప్రభుత్వములు సహాయము, సేవలందించుటకు ప్రయత్నించవలెను. కాని ఈ సేవ, జాతీయ, రాజకీయ లాభములు స్వలాభములు పొందుటకు చేయకూడదు. గత ఏడెనిమిది దశాబ్దముల నుండి నిరుపేద దేశముల సహాయము కొరకు ఐక్య రాజ్య సమితి అనేక కార్యక్రమములు, సంస్థలను నిర్వహించినది. వారు అభివృద్ధి చెందుచున్న దేశములలో ప్రకృతి వనరులను వెతుకుటకు కృషి చేసిరి. ఈ ప్రయత్నములన్ని జరిగినను అభివృద్ధి చెందుచున్న దేశములలో ఏ ఒక్క దేశము కూడ అభివృద్ధి చెందలేదు. అభివృద్ధి చెందుచున్న దేశములలో పెద్ద ఎత్తున జరుగుచున్న అవినీతి కూడ ఇందుకొక కారణమనుటలో అనుమానం లేదు. అభివృద్ధి చెందిన దేశములు తమ స్వార్థము కొరకు ఇటువంటి ప్రభుత్వముల వెంట కొనసాగుచున్నవని తెలుపుటకు మేము చింతించుచున్నాము. వ్యాపార ఒప్పందములు కూడ ఇటులనే జరుగుచున్నవి. ఫలితముగా సమాజములోని బీద, లేమితనము గల వారిలో నిరాశ, నిస్పృహ పెరుగుచున్నది. ఈ నిరాశ, నిస్పృహయే దేశములలో తిరుగుబాటు, పీడనమునకు దారి తీయును. ఇటువంటి వారు తమ నాయకులకు వ్యతిరేకంగానే కాక పశ్చిమ శక్తులకు విరుద్ధముగా కూడ నిలబడిరి. వీరు ఉగ్రవాదమును కోరువారి చేతిలోకి వెళ్ళిపోవుదురు. వీరి నిరాశ నుండి వారు పూర్తిగా లబ్ది పొందిరి. అందుకే నేడు ప్రపంచ శాంతి అదృశ్యమైనది.

సదా అన్యాయమే అశాంతికి కారణమగును. ఒక దేశము అన్ని హద్దులను దాటి ఇతర దేశముల వనరులను ఆక్రమించినచో మిగతా దేశములు ఈ దౌర్జన్యమును నిరోధించుటకు చర్యలు చేపట్టవలెను. ఇటువంటి చర్యలు సదా న్యాయముతో చేయవలెను. ఇటువంటి ఆచరణీయ చర్యల గురించి ఇస్లాం మనకిట్లు మార్గదర్శనము చేయును.

అనగా విశ్వాసులలోని రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుము. వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు దిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో, అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కోట్లాడుము.

మానవుని సహజ గుణము, ప్రకృతి అనుసారము ఇస్లాం ఇట్లు బోధించును. ఒక జాతి రెండు వర్గములు, రెండు జాతులు లేదా రెండు దేశముల మధ్య పరస్పరము యుద్ధము సంభవించినప్పుడు సంధి కొరకు ఒక పరిష్కార సమితి లేదా సెక్యూరిటి కౌన్సిల్ వుండవలెను. అది నోటి మాటలే కాక క్రూరున్ని నివారించి బాధితునికి సహాయమందించవలెను. ఎవడేని ఈ కౌన్సిల్ నిర్ణయమును నిరాకరించినచో ఎ×ూ చేసినచో అతడు తన మొండి తనము వీడునంత వరకు కౌన్సిల్ మిగతా సభ్యులందరు ఏకమై అతనికి వ్యతిరేకముగా పోరాడవలెను. ఇదే సరైన ఇస్లామ్ లీగ్ ఆఫ్ నేషన్స్ ప్రతిరూపము. ఈ సిద్ధాంతమును విస్మరించినందుకే ప్రస్తుత ఖ.చీ.ూ ఐక్య రాజ్య సమితి తన నిర్ణయములను అమలు చేయించుటలో కొన్ని సందర్భాలలో విఫలమగచున్నది. బలమైన దేశములు, జాతులు బలహీన దేశములు, జాతుల హక్కులను కాలరాయుచున్నవి. శాంతి స్థాపనకు ఇస్లాం బోధనలను ఆచరించనంత వరకు ప్రపంచములో స్వయముగా రూపొందించిన ఈ సిద్ధాతంముల ద్వారా శాంతి ఏర్పడదు. ఇస్లాం సిద్ధాంతములను వీడిన ఫలితమే ఇరాక్ వినాశనము, లీబియా రక్తసిక్త విప్లవము, సీరియా రక్తపాత అల్లర్లు, ఈజిప్ట్ ప్రస్తుత సంక్షోభ రూపంలో వెలువడుచున్నది. సరైన సమయంలో ఈ పరిస్థితులను అదుపు చేయనిచో నిశ్చయముగా ఇవి మూడవ ప్రపంచ యుద్ధమునకు సంకేతమగును. ఈ ప్రమాదములను గమనించి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఐదవ ఖలీఫా సయ్యద్నా హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి మిస్టర్ బిన్యామీన్ నితిన్‌యాహు, కెనడా ప్రధాన మంత్రి మిస్టర్ స్టీఫెన్ హార్బర్, ఇస్లాం ప్రజా స్వామ్య ఈరాన్ అధ్యక్షుడు గౌ॥ మహ్మూద్ అహ్మద్ నజాదీ, సవూది అరబ్ రాజు మిస్టర్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్ అస్సవూద్, అమెరికా అధ్యక్షుడు గౌ॥ బరాక్ ఒబామా పేరున సదుద్దేశముతో ఉత్తరములు వ్రాసి దిగజారుచున్న ప్రస్తుత ప్రపంచ శాంతి స్థితి, అణు శక్తి యుద్ధ భయంకర నీడ నుండి రక్షణ పొందుటకు పరస్పరము సంభాషణల ద్వారా శాంతి, న్యాయ స్థాపనకు కృషి చేయవలెనని హృదయపూర్వకముగా కోరిరి. ఏదో రకంగా ఇటువంటి యుద్ధము మొదలైనచో అది మానవుల ప్రాణాలను కోల్పోవు నిరంతర దృశ్యమగును. వికలాంగులుగా, అంగవైకల్యముతో జన్మించు భావి తరాలు కూడ ఈ యుద్ధముతో బాధపడును. నా దృష్టిలో ఇటువంటి స్థితిలో ప్రపంచ ప్రగతిపై దృష్టి సారించే బదులు ప్రపంచమును వినాశనము నుండి రక్షించుటకు నిశ్చయముగా ప్రయత్నము చేయవలసిన అవసరమున్నదని హుజూర్ తెలిపిరి. (తదుపరి సంచికలో)

(తదుపరి సంచికలో)

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** **Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz